# DD9 వార్త

తెలుగు దినపత్రిక

శుక్రవారం, నవంబర్ 7, 2025

## రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి

- 13.75 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి
- భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలి
- రక్షణ పెంపుదలకు మరింత కృషి అవసరం
- మైనింగ్ తో పాటు అన్ని శాఖల అధికారులు బాగా పనిచేయాలి
- ఏ పని పెండింగ్ లో ఉండకూడదు
- పనితీరులో అలసత్వాన్ని సహించేది లేదు
- అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో ప్రత్యేక సమీక్షలో సీఎండీ ఎన్. బలరామ్

9లో



## రామ..రామ..

# యథేచ్ఛగా.. బెల్టు దందా..




### భద్రాద్రి పుణ్యక్షేత్రం సమీపంలోనే నిర్వహణ




- గుడి, బడి, ప్రభుత్వ కార్యాలయాల ముంగిట బెల్టు షాపులు..
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న పట్టించుకోని వైనం
- ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యంపై సర్వత్రా ఆగ్రహం
- భక్తులు, పర్యాటకులు, స్థానికులకు తీవ్ర అసౌకర్యం
- శాంతిభద్రతలకు విఘాతం

వివరాలు 2లో

దక్షిణ అయోధ్యగా విరసిల్లుతున్న పవిత్ర భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి పుణ్యక్షేత్రం పరిసరాల్లో బెల్టు షాపులు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. గుడి, బడి, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు అనే తేడాలేకుండా పట్టణంలో విచ్చల విడిగా సాగుతున్న ఈ అక్రమ మద్యం దందా భద్రాచలం పవిత్రతకు భంగం కలిగిస్తోంది. ప్రధానంగా, బెల్టు షాపులను నియంత్రించడంలో ఎక్సైజ్ శాఖ చూపిస్తున్న తీవ్ర నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

భద్రాచలం, నవంబర్ 6 డిడి9 వార్త





గ్రీన్ భద్రాద్రి సేవలు

## చిరస్మరణీయం

- భద్రాచలాన్ని 'హరిత భద్రాద్రి'గా మార్చిన ఘనత వారిదే
- రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య

12లో

## సమ్మక్క జాతర ఏర్పాట్లు వేగవంతం

- ఐదు కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అంకురార్పణ
- సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్ సహకారంతో ఏర్పాట్లు

7లో





4లో

## నివేదిక ప్రభుత్వానికి పంపిస్తా

- కలెక్టర్ రాహుల్ శర్మ

## హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

- రూ.1500 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు

12లో

## మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంప్ కార్యాలయం ముట్టడి

- పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను చదువుల నుండి దూరం చేసే కుట్రలో ప్రభుత్వం – రేణుకుంట్ల ప్రీతం

6లో






## రామ..రామ.

# యథేచ్ఛగా.. బెల్టు దందా..

### భద్రాద్రి పుణ్యక్షేత్రం సమీపంలోనే నిర్వహణ

- గుడి, బడి, ప్రభుత్వ కార్యాలయాల ముంగిట బెల్టు షాపులు..
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న పట్టించుకోని వైనం
- ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యంపై సర్వత్రా ఆగ్రహం
- భక్తులు, పర్యాటకులు, స్థానికులకు తీవ్ర అసౌకర్యం
- శాంతిభద్రతలకు విఘాతం

**భద్రాచలం, నవంబర్ 6 డిడి9 వార్త :** భద్రాచలం పట్టణంలో బెల్టు షాపుల నిర్వహణ పట్టణం లోని సిండికేట్ కనుసన్నల్లో అడ్డూ అదుపూ లేకుండా జోరుగా సాగుతోంది. మరోవైపు పవిత్ర పుణ్యక్షేత్రం భద్రగిరి లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి తెలుగు రాష్ట్రాల దేశ నలుమూలల నుండి రామయ్య దర్శనం కోసం వచ్చే భక్తులకు గుడికి వెళ్లే మార్గంలో, గుడి చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో బెల్టు షాపుల దందా పెరగడం వల్ల వచ్చే భక్తులు, పర్యాటకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మందుబాబుల వల్ల పవిత్ర భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి కి చెడ్డపేరు వస్తోందని భక్తులు ఆవేదన , ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయం ఐటీడీఏ ఆవరణంలోని ట్రైబల్ మ్యూజియం సమీపంలో, ఐటీడీఏ రోడ్ లోని కాలేజ్ గ్రౌండ్, శివాలయం వద్ద కూడా వైన్ షాపులతో పాటు బెల్టు షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నాయి. ఈ బెల్ట్ షాపుల నిర్వహణ వలన ప్రజలకు ఇబ్బందికర మారింది . అంబేద్కర్ సెంటర్ లోని ప్రైవేటు ఆసుపత్రి సమీపంలోను , అంబేద్కర్ సెంటర్ నడిబొడ్డున , ఉదయ భాస్కర్ సినిమా హాల్ ముందు, చర్ల రోడ్ గాయత్రి ఆలయం సమీపంలోని పాన్ షాపుల్లో, కాలేజీ సెంటర్, పాత మార్కెట్ లలో అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఇలా హద్దు అదుపు లేకుండా భద్రాచలం పట్టణంలో పట్టపగలే బెల్ట్ షాపుల దందా పెరిగిపోయింది. బెల్టు షాపులను నియంత్రించడంలో ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం ఒకవైపు, మరోవైపు పోలీసుల హెచ్చరికలు బేఖాతరు చేస్తున్న బెల్ట్ షాపుల నిర్వాహకులు. ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే బెల్టు షాపుల నిర్వహణ ఇష్టారాజ్యంగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు. బహిరంగంగా అందరికీ తెలిసినా, తమకు సంబంధం లేదన్నట్టు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో పోలీస్ శాఖ తనిఖీలు చేసి కేసులు నమోదు చేసి, హెచ్చరించినా మార్పు రాలేదు. రాత్రి వేళల్లో రోడ్ల పై తిరగాలంటే భయంకరమైన వాతావరణం నెలకొందని, శాంతి భద్రతలకు బెల్టు షాపులే విఘాతం కలిగిస్తున్నాయని ప్రజలు చెబుతున్నారు. మరోవైపు అధిక ధరలకు మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయని మందుబాబులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం మద్యం షాపుల్లో క్వార్టర్ బాటిల్ విక్రయం నిలిపివేసి, వాటిని అనుబంధంగా ఉన్న బెల్టు షాపులకు తరలిస్తున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. మద్యం షాపుల్లో ఎంఆర్ పీ కే అమ్మాలనే నిబంధన ఉండటంతో, అధిక రేట్లకు విక్రయించేందుకు ఈ విధంగా బెల్టు షాపులకు తరలిస్తున్నారని మందుబాబులు ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రమాదాలకు కారణమవుతున్న మద్యం విక్రయాలు

భద్రాచలం పట్టణం శివార్లలో, చర్ల, ఐటీడీఏ, కూనవరం రోడ్లలో ఫ్యామిలీ రెస్టారెంట్ బోర్డులు పైకి కనిపించినా, లోపల మాత్రం మద్యం అమ్మకాలు దర్జాగా సాగుతున్నాయి. ఈ రోడ్లలో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు కూడా ఈ మద్యం విక్రయాలే కారణమని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.



### స్థానిక ప్రజల డిమాండ్

ఎక్కడ పడితే అక్కడ, చివరికి ఇళ్ల మధ్య కూడా ఏర్పాటు చేస్తున్న బెల్టు షాపులను నియంత్రించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, రామ భక్తులు, పర్యాటకులు ఉక్కుపాదం మోపాలని పోలీస్ అధికారులను కోరుతున్నారు. పవిత్ర భద్రాద్రి పుణ్యక్షేత్రానికి చెడ్డపేరు తెస్తున్న ఈ అక్రమ దందాను తక్షణమే అరికట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను చెల్లించాలని

# టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన

- **ఫీజు బకాయిలు వచ్చేవరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తాం**
- **రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్,డాక్టర్ బాలు**

**కామారెడ్డి,నవంబర్ 06(డిడి9 వార్త) :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిష్ లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ కామారెడ్డి జిల్లా కలెక్టర్ ముందు టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి పరిపాలన అధికారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్,డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గడిచిన నాలుగు సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు, స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడంతో ఒకవైపు విద్యార్థులు మరొకవైపు యాజమాన్యాలు,అధ్యాపకులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పెండింగ్ ఫీజుబకాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో టిడిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫీజు పోరు యాత్రలో స్వయంగా పాల్గొని నాటి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వం అనుసరించిన విద్యారంగ వ్యతిరేక విధానాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని,వెంటనే ప్రభుత్వం ఆత్మ విమర్శ చేసుకుని పూర్తి ఫీజు బకాయాలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు.వివిధ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు వారికి సంబంధించిన సర్టిఫికెట్లను కళాశాలల నుండి పొందలేకపోతున్నారని యాజమాన్యాలు బకాయిలు వచ్చిన తర్వాత సర్టిఫికెట్లను ఇస్తామని అంటున్నాయని దీనివలన ఉన్నత ఉద్యోగ అవకాశాలను కూడా కోల్పోతున్నారని అన్నారు. వేలాదిమంది అధ్యాపకులు వివిధ కళాశాలలో పనిచేస్తున్నారని వారికి వేతనాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలు ఇబ్బందుల్లోకి వెళ్లిపోవడం జరిగిందని ఈ విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బకాయిల విడుదల కార్యక్రమాల కోసం కార్యాచరణ ప్రకటించి కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.విజిలెన్స్ దాడుల పేరుతో కళాశాలలను బెదిరించడం సరికాదని ఫీజుబకాయలను పూర్తిగా చెల్లించిన తర్వాత ఎలాంటి దాడులు చేసిన విద్యార్థి సంఘం స్వాగతిస్తామని అన్నారు.ఫీజుల బకాయిలు అడిగినప్పుడు మాత్రమే విజిలెన్స్ దాడులు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తుకు వచ్చాయా మరి రెండు సంవత్సరాల నుండి ఎందుకు దాడులు చేయలేదని ప్రశ్నించారు. విద్యార్థుల పట్ల ద్వంద వైఖరిని మానుకోవాలని లేకపోతే టిఆర్ఎస్ పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని విషయాన్ని గుర్తుతెరగాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ బాధ్యులు మోతె రాజిరెడ్డి,రాష్ట్ర నాయకులు చౌట గణేష్,తోట మనోహర్ పటేల్, జహీరాబాద్ పార్లమెంట్ బాధ్యులు అంజల్ రెడ్డి,సతీష్,రాజు,నవీన్, సందీప్,రమేష్,నందకిషోర్ లు పాల్గొనడం జరిగింది.








## మధ్యాహ్న భోజన కార్మికులపై ఒత్తిడి మానుకోవాలి: ఏఐటీయూసీ

**నిజామాబాద్, నవంబర్ 06 (డీడీ9 వార్త) :**

మధ్యాహ్న భోజన పథకం అమలులో నిధుల కొరత, అధికారుల ఒత్తిడిపై ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా విద్యాశాఖ అధికారి మధ్యాహ్న భోజన కార్మికుల పై ఒత్తిడి పెంచడం మానుకోవాలని, నెలకు నాలుగు సార్లు మటన్, చికెన్ పెట్టాలని డీఈవో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యాశాఖ కమిషనర్, జిల్లా ఉన్నతాధికారులకు వినతి పత్రం అందించినట్లు ఆయన గుర్తు చేశారు. డీఈవో మాత్రం కూరగాయలు, పప్పు, ఉడకబెట్టిన గుడ్డుతో పాటు మాంసాహారం పెట్టాలని ప్రచారం చేయడం సరికాదన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఈ పథకంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి కేవలం రూ.6.78 ఇస్తుండగా, ఉన్నత పాఠశాల విద్యార్థులకు గుడ్డుతో కలిపి రూ.13.17 మాత్రమే ఇస్తున్నారు. బహిరంగ మార్కెట్లో మాంసాహారం ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో, ప్రభుత్వమిచ్చే రూ.13.17తో ప్రభుత్వం ప్రకటించిన పూర్తి మెనూ (రెండు కూరగాయలు, పప్పు, కోడిగుడ్లు) అమలు చేయడం సాధ్యం కాదని ఓమయ్య స్పష్టం చేశారు. ఈ తక్కువ నిధులతో మాంసాహారం ఎలా వండి పెట్టగలరని ప్రశ్నించారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలంటే కనీసం ఒక్క విద్యార్థికి రోజుకు రూ.22 కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తగినంత నిధులు ఇవ్వకుండా, అసాధ్యమైన మెనూను అమలు చేయాలని అధికారులు ఒత్తిడి పెంచుతుండటంతో ఇప్పటికే కొంతమంది మధ్యాహ్న భోజన కార్మికులు ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు.

## కామారెడ్డి కలెక్టరేట్‌లో నకిలీ ఐఏఎస్ హల్చల్

- **నేను ఐఏఎస్‌ను.. ఇంచార్జి కలెక్టర్ హోదాలో వచ్చానంటూ నకిలీ ఉత్తర్వులతో మహిళ హంగామా**

**కామారెడ్డి,నవంబర్ 06(డిడి9 వార్త) :**

కామారెడ్డి కలెక్టరేట్ లో నకిలీ ఐఏఎస్ హల్చల్ రేపింది.నేను ఐఏఎస్ ను ఇంచార్జి కలెక్టర్ హోదాలో వచ్చాను అంటూ నకిలీ ఉత్తర్వులతో మహిళ హంగామా చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్ళితే హైదరాబాద్ జీడిమెట్లకు చెందిన మహిళ తనకు ఉద్యోగం వచ్చినట్టు కుటుంబ సభ్యులను నమ్మించేందుకు ఈ నెల 4వ తేదీన కామారెడ్డి కలెక్టరేట్‌కు కుటుంబ సభ్యులతో కారులో వచ్చి, కలెక్టర్ ఛాంబర్ వైపు వెళ్లి, తనను ఇంచార్జి కలెక్టర్‌గా నియమించారని నా ఛాంబర్ ఎక్కడ.. నా కుర్చీ ఎక్కడ అని హలచల్ చేసింది. కలెక్టరేట్లో ఉన్నతాధికారులు ఎవ్వరు లేకపోవడంతో సిబ్బంది డీఆర్వో మదన్ మోహన్ కు సమాచారం ఇవ్వడంతో అయన వచ్చాక ఉత్తర్వులను ఇస్రత్ జహాన్ అనే మహిళ చూపించింది. పత్రలను చుసిన అయనకు అనుమానం రావడంతో ఉత్తర్వులను ప్రభుత్వానికి పంపించామని, పైనుండి ఆదేశాలు వచ్చాక తమ నిర్ణయం చెబుతామని మహిళకు తెలిపారు.కాసేపు ఛాంబర్‌లో కూర్చొని వెళ్లిపోవడంతో, అనుమానంతో డిఆర్వో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా తూప్రాన్ వద్ద మహిళను అదుపులోకి తీసుకుని విచారించగా, 2020 నుండి గ్రూప్స్ పరీక్షలకు ప్రిపేర్ అవుతుందని, ఉద్యోగం వచ్చిందని కుటుంబ సభ్యులను నమ్మించేందుకే ఈ ప్రయత్నం చేసిందని పోలీసుల నిర్ధారించి దీంతో మహిళపై చీటింగ్ కేసు పెట్టి నోటీసులను ఇచ్చి ఆమెను వదిలేశారు.





## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి నవంబర్ 6 (డిడి 9 వార్త)**

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడంలో సిటీ స్కాన్ యంత్రం ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ప్రత్యేకంగా ప్రమాదాలు, అత్యవసర వైద్య చికిత్స, నిపుణుల నిర్ధారణకు ఇది చాలా ఉపయోగకరమని తెలిపారు.

గురువారం ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ( ఇ సి ఐ ఎల్ )సంస్థ తమ సీఎస్ఆర్ నిధుల నుండి ఆధునిక సిటీ స్కాన్ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు అప్పగించారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతీక్ కుమార్ చక్రవర్తి, డిప్యూటీ మేనేజర్లు డాక్టర్ పి. వేణుబాబు, సునీల్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజేంద్ర ప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 06(డిడి9 వార్త) :**

సాలూర మండలం సాలంపాడ్ గ్రామంలోని ప్రజలకు సైబర్ నేరాలపై బోధన్ రూరల్ పోలీసులు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోజురోజుకు పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు మరియు లింక్‌ల విషయంలో జాగ్రత్త వహించాలని ఈ సందర్భంగా సూచించారు. ఉద్యోగాలు, బహుమతులు లేదా తక్కువ వడ్డీకే రుణాలు వంటి ఆశ చూపించి జరిగే మోసాలపై ప్రజలకు వివరించారు. రైతుల ఖాతాలలో వరి ధాన్యం అమ్మిన డబ్బులు పడుతున్నందున వాటిని ఆసరా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని, రైతులు ఓటీపీ ఎవ్వరికిచెప్పవద్దనివెల్లడించారు.ఎవరికైనా సైబర్ నేరం జరిగితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు గ్రామస్తులకు తెలియజేశారు.




## రాజ్యాంగ హక్కుల అమలుకై పోరాటం : రాష్ట్ర పౌర హక్కుల సంఘం

**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 06(డీడీ9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర పౌర హక్కుల సంఘం యొక్క మూడవ రాష్ట్ర మహాసభలు నవంబర్ 8, 9 తేదీలలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరప తలపెట్టిన నేపథ్యంలో బోధన్ పట్టణంలో మహాసభల గోడ ప్రతులను గురువారం ఆవిష్కరించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు వి.సంగం మాట్లాడుతూ... గత ఐదు దశాబ్దాలుగా నిర్బంధాన్ని ఎదుర్కొంటూనే బలమైన పౌర హక్కుల ఉద్యమాన్ని నిర్మిస్తోందని తెలిపారు. రాజ్యం జరిపిన భూటకపు ఎన్‌కౌంటర్లలో ప్రాణాలర్పించిన ఉద్యమకారుల కోసం, ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని, కారకులపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జీవించే హక్కు, భావ ప్రకటనా స్వేచ్ఛకై పౌర హక్కుల సంఘం పోరాడుతుందన్నారు. మధ్య భారత ఆదివాసి ప్రాంతాల్లో ఖనిజ సంపద దోపిడీకి పాల్పడుతున్న ప్రభుత్వ చర్యలను, 1/70 చట్టం, ఐదవ షెడ్యూల్, పెసా చట్టాల ఉల్లంఘనను తీవ్రంగా ఖండించింది. ఈ రెండు రోజుల మహాసభలను ప్రజలు, విద్యార్థులు, ప్రజాస్వామికవాదులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుర్రం జలంధర్, వీరభద్రయ్య, న్యాయవాది తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరుల ఆశయ సాధనకు ఐక్యంగా పోరాటం : సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పిలుపు

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 06(డిడి9 వార్త) :**

అమరవీరుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు గుమ్ముల గంగాధర్ పిలుపునిచ్చారు. ఎడపల్లి మండల కేంద్రంలో గురువారం అమర వీరుల సంస్మరణ సభ జరిపారు. అమర వీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... వంద సంవత్సరాల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమ చరిత్రలో స్వాతంత్ర్యం కోసం లక్షలాది మంది ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారని ఆయన గుర్తు చేశారు. డివికె కృష్ణన్న, కామ్రేడ్ యాదగిరి, రాయల రవన్న, రాయలచంద్రశేఖర్, శావలం సాయిల్ అన్న, పిట్ల ఎల్లన్న, కుమారస్వామి, పడాల రాములు వంటి అమరులు భూమి, భుక్తి విముక్తి కోసం పోరాడారని, కొన్ని ఫలితాలు కూడా సాధించుకున్నారని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా, ఆ పోరాట ఫలితాలను కేవలం దేశంలోని కొద్ది మంది పెట్టుబడిదారులు, దోపిడీదారులు, స్వార్థపరులు మాత్రమే అనుభవిస్తున్నారని, రైతు, కార్మిక, యువజన సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ హక్కుల సాధన కోసం రైతులు, రైతు కూలీలు అందరూ ఐకమత్యమై భవిష్యత్తు ఉద్యమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజా పందా మాస్ లైన్ బోధన్ డివిజన్ నాయకులు నాగన్న, పార్వతి రాజేశ్వర్, సుల్తాన్ సాయిలు, షేక్ నసీర్, సిద్ధ పోశెట్టి, ఎడపల్లి మండల నాయకులు మల్లేష్, రవి, సుదర్శన్, పశువుల గోపాల్, భూమయ్య పాల్గొన్నారు.

## కామారెడ్డి లో ఆర్టిఐ సమక్షంలో ఇండో రోజ్ నర్సరీ నూతన ప్రారంభోత్సవం

- **కార్యక్రమాన్ని ప్రారంభించిన కామారెడ్డి అటవీ శాఖ అధికారి శ్రీ రామకృష్ణ (ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్) & హెచ్ డబ్ల్యు సి నోడల్ ఆఫీసర్....**

**కామారెడ్డి,నవంబర్ 06(డిడి9 వార్త) :**





కామారెడ్డి పట్టణంలోని ఎన్ హెచ్ 7 హైదరాబాద్ రోడ్లో ఇండో రోజ్ నర్సరీ యజమాని అబ్దుల్ సయ్యద్ కుమారుడు అబ్దుల్ రహిమాన్ నిజాంబాద్ వాస్తవ్యులు కామారెడ్డి లో కూడా వారి సేవలను ప్రజలకు అందించే ఉద్దేశంతో నూతన ఇండో రోజ్ నర్సరీని స్థాపించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమానికి కామారెడ్డి డివిజనల్ ఫారెస్ట్ అధికారి పి వి రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా అబ్దుల్ రహిమాన్ ను అభినందించారు. అలాగే సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండో రోజు నర్సరీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ సలీం మాట్లాడుతూ నేటి రోజుల్లో కాలుష్య వాతావరణం రోజు రోజుకు పెరుగుతుంది కాబట్టి ప్రతి ఇంటిలో గాని చుట్టుప్రక్కల ఆవరణలో గాని చెట్లను లేదా పూల మొక్కలను నాటాలన్నారు. కామారెడ్డి వాసులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇట్టి నర్సరీ ద్వారా మొక్కలను తీసుకొని ప్రతి ఇంటికి రెండు మొక్కల చొప్పున పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇండోరోజ్ నర్సరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కామారెడ్డి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్లు, నాగిరెడ్డిపేట్ రేంజ్ ఆఫీసర్ వాసుదేవ్ ,డి ఆర్ ఓ అనురాగిణి, ఎస్ ఎఫ్ ఓ గోపాల్,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కామారెడ్డి , సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా ప్రతినిధులు రాష్ట్ర సలహాదారులు కేతు రమణారెడ్డి, న్యాయవాది ఈక శ్రీనివాసరావు, హెచ్ఆర్సీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య, సిర్నాపల్లి ప్రదీప్ కుమార్ ,ఎం.వి భాస్కర్, దండగుల లింగమయ్య, మహిళ అధ్యక్షురాలు న్యాయవాది ఏజిపి షబానా బేగం, భాగ్యలక్ష్మి, అన్వర్ గౌరీ ,యాదగిరి గౌడ్ ,స్వామి, పంతులు రవి, డైరీ లింగం మొహమ్మద్ అర్బాస్,,నర్సరీ యజమాని అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# నివేదిక ప్రభుత్వానికి పంపిస్తా

- **కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి నవంబర్ 6 (డి డి 9 వార్త )**



జిల్లాలోని పలిమెల మండలం లెంకల గడ్డ, పంకెన గ్రామాల మధ్యలోని అటవీ ప్రాంతంలో మంగళవారం నాడు సంభవించిన భారీ సుడిగాలుల తీవ్రతకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిక పంపి స్తానని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బారి సుడిగాలికి ధ్వంసం అయిన పంటలను, అటవీ ప్రాంతాన్ని గురువారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. పలిమెల మండలం లెంకల గడ్డ శివారు అటవి ప్రాంత పంట పొలాలలో మంగళవారం బారి సుడిగాలి ప్రభావానికి పంటలు, అడవిలో చెట్లు కూలిపోగా సుమారు 30 నుండి 40 ఎకరాలలో పత్తి, మిర్చి, వరి పంటలు ధ్వంసం అయ్యాయని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు ప్రాథమికంగా పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు అందించాలి అని అధికారులను ఆదేశించారు. అధికారులు అందించిన నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం వాహనం వెళ్ళడానికి అవకాశం లేకపోగా మోటార్ సైకిల్ పై అటవీ శాఖ అధికారులతో కలిసి వెళ్లి నేలకొరిగిన వృక్షాలను పరిశీలించారు. అటవి ప్రాంతంలో విరిగిన చెట్లను లెక్కించి నివేదిక అందించాలని సూచించారు. చెట్లు నేలకొరిగిన చోట నూతన ప్లాంటేషన్ చేపట్టి అడవుల పునరుద్ధరణ కు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, ఎఫ్ డిఓ సందీప్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి సునీల్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, తహసీల్దార్ అనీల్, ఎంపిడిఓ సాయి పవన్ ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్మారక చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవం చేసిన ప్రొఫెసర్ జాడి ముసలయ్య జాడి మాధవరావు..

**మణుగూరు/ నవంబర్ 6 డి డి 9 వార్త (ప్రతినిధి)**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం చొప్పాలా గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీరంగాపురం లోని నివాసం ఉంటున్న స్మారక చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ జిల్లాలోని నియోజకవర్గంలోని ఎటువంటి ఇబ్బందులు ఉన్న జాడివారి కుటుంబం టెస్ట్ ద్వారా సహాయం చేయడానికి ముందడుగు వేయడం జరిగింది. ఈ ముందు అడుగేయడానికి గల జ్ఞాపకాలు అమ్మ నాన్న జ్ఞాపకాలు గుర్తుంచుకోని ట్రస్ట్ పెట్టడం వల్ల జిల్లాలోని నాయకులు అధికారులు ప్రతినిధులు విద్యార్థి నాయకులు జాడివారి బ్రదర్స్ ని అభినందిస్తున్నారు.

వ్యవస్థాపకుడలు ప్రొఫెసర్ జాడి ముసలయ్య, మాధవరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ జిల్లాలోని కొన్ని కొన్ని గ్రామాలలోని విద్యుత్ సౌకర్యం లేదు. రోడ్లు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న వర్షాలు పడుతున్న ఈ కాలంలో, రాత్రి సమయంలో ఇంటిలో వెలుతురు లేక పిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అయ్యప్ప స్వాములతో ప్రత్యేక పూజలు చేశారు.


ఈ ట్రస్ట్ ద్వారా మా అంతు మీ సాయం చేస్తామని తెలిపారు. పిల్లలకి బుక్స్ ప్యాడ్స్ నోట్స్ లు బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జాడి ముసలయ్య జాడి మాధవరావు జాడి కోటేశ్వరరావు, అయ్యప్ప స్వాములు గ్రామస్తులు పాల్గొన్నారు ఇలాంటి టెస్ట్ ద్వారా మండలంలో నియోజకవర్గం లో జిల్లాలోని అభివృద్ధి పనులకు ముందుంటామని జాడి బ్రదర్స్ తెలిపారు....



# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- **సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్**

**కామారెడ్డి,నవంబర్ 06(డిడి9 వార్త :**



సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ధర్నా కార్యక్రమానికి హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న రెండు కోట్ల 28 లక్షల బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీ లోపు వంట బిల్లులు వేతనాలు చెల్లించాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ యూనిఫారం గుర్తింపు కార్డులో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటే వాటిని చెల్లించకుండా ఎమ్మెల్యే గారు హెడ్మాస్టర్లు టీచర్లు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టమని ఒత్తిడి చేయడం సరికాదన్నారు ఇప్పటికే అప్పుల పాలైనటువంటి కార్మికులకు మెనూ అమలు చేయడం సాధ్యం కాదని తెలియజేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికుల్లో మెజార్టీ కార్మికులు ఎస్సీ ఎస్టీ బీసీలకు సంబంధించిన పేద కింది స్థాయి తరగతి ప్రజలు వాళ్ళు ఈరోజు ఈ అప్పుల బాధలు భరించలేక ఇంట్లో ఉన్న సామాన్లు తాళిబొట్లు తాకట్టు పెట్టి బతుకుతెరువు కోసం ఈరోజు వంట కార్మికులుగా కొనసాగుతున్నారు కాబట్టి అధికారులైనా ఎమ్మెల్యే గారైన మానవత దృక్పథంతోని వాళ్ళ బిల్లులు ఇచ్చేందుకు కృషి చేయాలని అప్పటివరకు ఒత్తిడి చేసి వాళ్లను మానసిక వేదన గురిచేసి ఇబ్బందులకు నెట్టకూడదని ప్రకటనలో కోరారు.

ఈ కార్యక్రమంలో వెంకటేష్ సరస్వతి ప్రమీల పరశురాములు దుర్గయ్య సత్తయ్య వాణి స్వప్న రెడ్డి రజిత షబ్బీర్ జావీద్ మరియు కార్మికులు పాల్గొన్నారు

# డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని రద్దు చేయాలి

**నవంబర్ 06, హుజురాబాద్ (డీడీ 9,వార్త):**



హుజురాబాద్ వద్ద ప్రతిపాదించిన వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని తక్షణమే రద్దు చేయాలని బీసీ జేఏసీ, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్లు ఈ డంపింగ్ యార్డ్ నిర్మాణం కొరకు టెండర్ నోటీసు జారీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కింసారపు సమ్మయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ డంపింగ్ యార్డ్ నిర్మాణం వల్ల హుజురాబాద్ పరిసర ప్రాంతాలలో తీవ్రమైన వాతావరణ కాలుష్యం ఏర్పడి ప్రజలు, జీవరాసులు తీవ్ర అనారోగ్యానికి గురికాబడే అవకాశం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్, మాట్లాడుతూ... ఇక్కడి పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై అధికారులపై ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఇటువంటి వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణం రద్దు కొరకు, మున్సిపల్ కమిషనర్ అడ్మినిస్ట్రేషన్ మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్కు తగు సిఫారసు చేసి, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మాణం జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ, ప్రజాసంఘాల నాయకులు ఆకుల సదానందం, మహమ్మద్ ఖాలీక్ హుస్సేన్ కొలిపాక శంకర్, చిలుక మారి శ్రీనివాస్, తాటిపాముల కనకయ్య, రామ్ సారయ్య,, గౌరీశెట్టి సాంబయ్య, దొంత హరికిషన్, వేల్పుల రత్నం, పెద్దపేట రమేష్, మండల వీరస్వామి, భారత ప్రభాకర్, దాసరి మల్లేశం, గోస్కుల మధుకర్, గరవేణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచడమే ముఖ్య ఉద్దేశం

- **ఉద్యాన శాఖ అధికారి కోపిరి లావణ్య.**

**నవంబర్ 6 డి డి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచాలని ఉద్దేశంతో వెంకటాపురం మండలంలోని మూడు క్లస్టర్ల రైతు వేదికలలో ఉద్యాన శాఖ ,వ్యవసాయ శాఖ మరియు కే ఎన్ బయో సైన్సెస్ కంపెనీ సంయుక్తంగా రైతులకు ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జి లకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఆయిల్ ఫామ్ యొక్క సాగు విధానం, నీటి ఫెర్టిలైజర్ యాజమాన్యం, చీడపీడలు ప్రభుత్వ అందిస్తున్న రాయితీ తదితర వివరాల గురించి ఉద్యాన శాఖ అధికారి కోపిరి లావణ్య వ్యవసాయ అధికారి నవీన్ ఆయిల్ ఫామ్ ప్రతినిధులు సత్యేంద్ర సాంబశివరావు క్లుప్తంగా వివరించడం జరిగింది. మరిన్ని వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమాన్ని ఉద్దేశించి లావణ్య మాట్లాడుతూ ప్రతి దాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జి తప్పనిసరిగా 20 ఎకరాలు చేపించాలని, అందుకు సంబంధించిన రైతు పొలం పట్టా, వన్ బి, ఆధార్ కార్డ్ బ్యాంక్ పాస్ బుక్ ఫోటో డాక్యుమెంట్స్ ని డి డి అమౌంట్ ను ఆయిల్ ఫీల్డ్ ఎగ్జిక్యూట్ ఆఫీసర్ కి అందజేయాలని సూచించారు. వ్యవసాయ అధికారి నవీన్ మాట్లాడుతూ ఆసక్తి ఉన్న రైతులు మిగతా వారికి సైతం అవగాహన కల్పించి ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వెంకటాపురం, పాత్రపురం, మరికాల రైతు వేదికలలో అవగాహన సదస్సు సంబంధించి ఉద్యాన అధికారులు ,వ్యవసాయ ఏఈవోలు, ఆయిల్స్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్లు, సెంటర్ ఇన్చార్జిలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి : సాలూర ఎంపీడీఓ శ్రీనివాస్

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 06(డిడి9 వార్త) :**

సాలూర మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నూతనంగా ఎంపికైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి, వాటిని త్వరగా పూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన సాలూరలో కొత్త లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి ఆయన స్వయంగా భూమి పూజ చేసి, ఇల్లు నిర్మించాల్సిన స్థలానికి సంబంధించిన మార్కింగ్‌ను అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, నాణ్యతతో కూడిన నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అధికారులు ఎల్లప్పుడూ లబ్ధిదారులకు అందుబాటులో ఉంటారని, ఏవైనా ఇబ్బందులుంటే తమను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అల్లే జనార్దన్, కార్యదర్శి దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లే రమేష్, రాహుల్ లక్ష్మణ్, స్వామిగౌడ్, వెంకట్ పటేల్ ,వహీద్ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదలా నివారణ రోడ్డు భద్రత అవగాహన ప్రతీ ఒక్కరు పాటించాలి

**కామారెడ్డి,నవంబర్ 06(డిడి9 వార్త) :**

కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోడ్డు ప్రమాదాల నివారణ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం గురువారం కామారెడ్డి జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ యం.రాజేష్ చంద్ర ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందం చే నిర్వహించారు.అనంతరం ఆర్టీఏ అధికారులు AMI కృష్ణతేజ,రఫీ ,ఉదయ్ లు మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపవద్దని ప్రయాణం చేస్తున్నప్పుడు సీటు బెల్టు కచ్చితంగా ధరించాలని ట్రాఫిక్ సిగ్నల్స్ గ్రహించి నడపాలని మితిమీరిన వేగంతో ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరుగుతాయని సెల్ఫోన్ డ్రైవింగ్ చేయవద్దని మూలమలుపుల వద్ద జాగ్రత్తగా గమనించి నడపాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్,రామంచ తిరుపతి, శేషరావు,ప్రభాకర్,సాయిలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, స్టాఫ్ పాల్గొన్నారు.



# నేడు ఉదయం 10 గంటలకు 'వందేమాతరం' తప్పనిసరి : ఎంపీడీవో శ్రీనివాస్

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 06(డిడి9 వార్త) :**



సాలూర మండలంలోని అన్ని ప్రభుత్వ సంస్థలలో శుక్రవారం తప్పని సరిగా వందే మాతరం గీతాన్ని ఆలపించాలని సాలూర మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలనుసారం సాలూర మండలంలోని అన్ని పంచాయతీ కార్యదర్శులు వెంటనే చర్యలు చేపట్టి, నేడు ఉదయం సరిగ్గా 10 గంటలకు అన్ని ప్రభుత్వ సంస్థలలో వందేమాతరం గేయాన్ని ఆలపించేలా చూడాలని ఆదేశించారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బందికి తక్షణమే సూచనలు జారీ చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలను పకడ్బందీగా అమలు చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.







# మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంప్ కార్యాలయం ముట్టడి

- **పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్**
- **బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను చదువుల నుండి దూరం చేసే కుట్రలో ప్రభుత్వం – రేణుకుంట్ల ప్రీతం**

**పెద్దపల్లి, నవంబర్ 6 (డీడీ9 వార్త):**

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేశారు. కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన విద్యార్థి నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఏఐఎస్ఎఫ్ నాయకులను అదుపులోకి తీసుకుని కరీంనగర్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకపోవడం వలన ప్రైవేట్ కళాశాలలు బంద్ అయి విద్యార్థుల చదువులు అడ్డంకులు ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోంది అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను చదువుల నుండి దూరం చేసే కుట్ర పన్నుతోంది. సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్నా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం సీఎం నిర్లక్ష్యానికి నిదర్శనం. మూడు విద్యా సంవత్సరాలుగా రూ.8,500 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి,అని విమర్శించారు. విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో డిగ్రీ కళాశాలలు ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెబితే పరీక్షలు నిర్వహించాయని, కానీ ఇప్పటికీ చెల్లింపులు జరగక విద్యార్థులు డబ్బులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్న దుస్థితి నెలకొందన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలు కూడా ఇప్పుడు ఫీజు బకాయిలు విడుదలయ్యే వరకు నిరవధిక బంద్‌కి సిద్ధమయ్యాయి, దీంతో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళాశాలల యాజమాన్యాలతో చర్చించి బకాయిలను విడుదల చేయాలి. లేదంటే ఏఐఎస్ఎఫ్ విద్యార్థులను ఏకం చేసి మిలిటెంట్ ఉద్యమాలు ప్రారంభిస్తుంది, అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి ఆజాద్, జిల్లా ఉపాధ్యక్షులు ములుగురి సోను, నాయకులు జశ్వంత్, బాలసాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# గుర్తింపు సంఘం రెండు కళ్ళ విధానం మానుకోవాలి

- **కార్మికుల సమస్యలపై అన్ని సంఘాలు ఐక్యంగా పోరాడాలి – తుమ్మల రాజారెడ్డి**
- **యాజమాన్యం దగ్గర నోరు మూసుకుని, బయటకు వచ్చి ధర్నాలు చేయడం సరికాదు**

**పెద్దపల్లి, నవంబర్ 6 (డీడీ9 వార్త):**

గుర్తింపు సంఘం ద్వంద్వ వైఖరిని మానుకోవాలని, రాష్ట్ర ఏఐటియుసి అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం అస్పష్ట ధోరణి అవలంబించడం విచారకరమన్నారు.

వారు మాట్లాడుతూ... "గతంలో లాభాల పంపిణీ సమయంలో ముఖ్యమంత్రి పక్కనే కూర్చుని చెక్కులు ఇచ్చి, తర్వాత బయటకు వచ్చి ఖండిస్తున్నామని చెప్పడం, తాజాగా 100-150 మస్టర్ల పెంపుపై మొదట స్వాగతం పలికి తర్వాత కార్మిక వ్యతిరేకత గమనించి ధర్నాలకు పిలుపునివ్వడం —— ఇవన్నీ ద్వంద్వ వైఖరి కాదా?" అని ప్రశ్నించారు.

స్ట్రక్చరల్ మీటింగ్‌లో యాజమాన్యాన్ని నిలదీయకుండా బయటకు రావడం ద్వారా ఏమి సాధించారో స్పష్టంచేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్‌కు దగ్గరగా ఉన్న కార్మికులకు మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం, ఫిట్ అయిన వారికి అపాయింట్‌మెంట్ లెటర్లు ఆలస్యం చేయడం, అలాగే సంవత్సరం క్రితం ఇచ్చిన క్లరికల్ పరీక్ష నోటిఫికేషన్‌ను నిర్వహించకపోవడం వంటి అంశాలపై గుర్తింపు సంఘం ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు.

ప్రతినెల క్రమంగా డ్యూటీలు చేస్తున్న కార్మికులకు కౌన్సిలింగ్ విధానం తెచ్చి వేధిస్తున్న యాజమాన్యంపై సంఘం ఎందుకు నోరు విప్పడం లేదని ఆయన విమర్శించారు. యాజమాన్యం సర్క్యులర్ ఇస్తే మేం సాధించామని చెప్పుకోవడం, సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రభుత్వంపై నిందలు వేయడం - ఇదే గుర్తింపు సంఘం విధానంగా మారింది అన్నారు.

సొంత ఇల్లు పథకం, పెరిక్స్‌పై ఐటి మాఫీ, మారుపేర్ల కేసులు, క్యాడర్ స్కీమ్ కమిటీలు ఎక్కడికి పోయాయి? ఎన్నికల్లో గెలిచినప్పటి నుండి రెండేళ్లు గడిచినా ఏ ఒక్క హామీ అమలులోకి రాలేదు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని అన్ని సంఘాలను కలుపుకొని యాజమాన్యంపై సంయుక్తంగా పోరాటం చేపట్టాలి.

సంస్థకు రావాల్సిన బకాయిలు సాధించడానికి, కొత్త గనుల అభివృద్ధికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేలా జేఏసీ ఏర్పాటు చేసి పెద్దన్న పాత్రలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఆర్జీ-1 అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, దాసరి సురేష్, వంగల శివరామిరెడ్డి, సానం రవి, పెనుమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శరీర దాతలు నిస్వార్థ సేవకులు

- **ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కాడావెరిక్ ప్రమాణ స్వీకారం**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 6, డిడి9 వార్త**

కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ తమ కొత్త బ్యాచ్ వైద్య విద్యార్థుల కోసం కాడావెరిక్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ప్రతి వైద్య విద్యార్థి విద్యా ప్రయాణంలో ఒక విశిష్టమైన మైలురాయిగా నిలుస్తుంది. మానవ దేహం పట్ల గౌరవం, బాధ్యత మరియు వైద్య నైతికత పట్ల అవగాహనను పెంపొందించడంలో ఈ కార్యక్రమం ముఖ్య పాత్ర పోషిస్తుంది అని ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరిరావు అన్నారు. వైద్య విద్యా ప్రక్రియలో మానవ దేహం చేసిన అపారమైన సహకారాన్ని గుర్తుచేస్తూ ఈ కార్యక్రమం భవిష్యత్ వైద్య నిపుణుల్లో మానవతా విలువలను నాటే ప్రేరణగా నిలిచింది. కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు సమిష్టిగా కాడావెరిక్ ప్రమాణం స్వీకరించి శరీర దాతల దేహాలను అత్యున్నత గౌరవం, గాంభీర్యం, సమగ్రతతో చూడాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా శరీరదాతల నిస్వార్థ సేవలకు గౌరవ సూచకంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉప ప్రిన్సిపల్ మాట్లాడుతూ, శరీర దానం యొక్క పరమార్థం, మానవతా ప్రాధాన్యతను ప్రత్యేకంగా వివరించారు. శరీర దానం మానవత్వానికి చిహ్నమని, దాతలు సమాజానికి అందిస్తున్న ఈ నిబద్ధత వైద్య విద్యా అభివృద్ధికి మూల స్తంభమని పేర్కొన్నారు. కళాశాల వైద్య విద్యా పరిశోధనలకు తమ అమూల్య దేహదానం ద్వారా సహకరించిన దాతల కుటుంబాలకు కళాశాల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ప్రజల్లో మానవతా సేవ పట్ల చైతన్యాన్ని పెంపొందించి, దేహదానం అనే మహోన్నత కర్మకు ప్రేరేపించడంలో సంస్థ అంకితభావంతో ఉందని ఉప ప్రిన్సిపల్ తెలిపారు. అదేవిధంగా మా కళాశాలకు శరీర దానం కార్యక్రమంలో నిరంతర మద్దతు అందించిన ఝాన్సి రాణి కంటి, శరీర దానం ట్రస్ట్‌కు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి అవగాహన కార్యక్రమాల ద్వారా కళాశాలకు శరీర దానాలు పెరిగి, వైద్య విద్యార్థులకు అనుభవాధారిత విద్యకు



దోహదం అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి అనాటమీ డాక్టర్ ప్రసన్న, వైద్య కళాశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బీరోలు సహకార పరపతి సంఘం సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**తిరుమలాయపాలెం నవంబర్ 6 ( డి డి 9 వార్త )**

వరి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రైవేటు వ్యాపారుల వద్ద వరి ధాన్యాన్ని విక్రయించి ఇబ్బందులు పడొద్దు అని ప్రభుత్వం నిర్ణయించిన కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వరి ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించుకొని రైతులు లబ్ధి పొందాలని బీరోలు సొసైటీ చైర్మన్ రామ సహాయం నరేష్ రెడ్డి అన్నారు. గురువారం బీరోలు సొసైటీ పరిధిలోని సుబ్లేడు కాకరవాయి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రైతులు ప్రభుత్వం రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఎంతో కృషి చేస్తుందని వారు పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోకుండా సొసైటీ కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని సన్న రకానికి 2.389 మద్దతు ధరతో పాటు బోనస్ 500 ఇస్తుందని లావులకి 20 రూపాయలు తక్కువ ఇస్తుందని ఆయన తెలిపారు. ప్రైవేటు వ్యాపారుల వద్ద వరి ధాన్యాన్ని విక్రయిస్తే కాటాలు తేడా ఉంటాయని నగదు రైతుకు చెల్లించే క్రమంలో మోసాలు జరుగుతాయని అలాంటి ఏమి కొనుగోలు కేంద్రాల్లో ఉండవని ఆయన తెలిపారు. నేరుగా రైతు ఖాతాలో నగదు జమవుతుందని వివరించారు. యాసంగి వరి ధాన్యం విక్రయించిన రైతులకు బోనస్ డబ్బులు పడాల్సి ఉందని అతి త్వరలో ప్రభుత్వం రైతు ఖాతాలో జనం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ లూథర్ విల్సన్, ఏవో నా రెడ్డి సీతారామరెడ్డి, ఏ ఈ ఓ బాలకృష్ణ, సాధన, సొసైటీ డైరెక్టర్ గుండాల లింగయ్య, అన్నం వెంకటరెడ్డి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు సంఘ బత్తుల సుమన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బత్తుల వెంకటనారాయణ, సర్వేర్ అప్పారావు, ఆర్ ఐ లక్ష్మణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.









# కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

- **ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆర్జీ-1 ఏరియాలో ధర్నాలు**
- **గనులు, డిపార్ట్మెంట్లు, ఓసిపి 5ల్లో అధికారులకు వినతి పత్రాల సమర్పణ**

**పెద్దపల్లి, నవంబర్ 6 (డీడీ9 వార్త):**

సింగరేణిలో కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆర్జీ 1 బ్రాంచ్ ఆధ్వర్యంలో గనులు, డిపార్ట్మెంట్లు, ఓసిపి 5 ప్రాంతాల్లో ధర్నాలు నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ 1 బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం, ఉపాధ్యక్షులు మాదన మహేష్, సంకె అశోక్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను మాట్లాడుతూ... గుర్తింపు సంఘం గెలిచిన తరువాత కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నాం. అయినప్పటికీ కొందరు సంఘాలు ఏఐటియుసిపై అసత్య ప్రచారం చేస్తున్నాయి. కార్మికులు అలాంటి ప్రచారాలను నమ్మరాదు, అని స్పష్టం చేశారు. వారు యాజమాన్యంపై తీవ్ర విమర్శలు చేస్తూ, కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. మార్చిలో జరిగిన స్ట్రక్చరల్ మీటింగ్‌లో సంవత్సరానికి 150 మస్టర్లు తప్పనిసరి చేస్తూ తీసుకున్న నిర్ణయం కార్మికులకు అన్యాయమని పేర్కొన్నారు. సిఐటియు, ఐఎన్టీయుసి వంటి ఇతర సంఘాలపై వారు విమర్శలు చేస్తూ, వీరి ప్రచారం ఆర్భాటం ఎక్కువ, పోరాటం తక్కువ. ప్రభుత్వం, యాజమాన్యం ఎదుట పోరాటం చేయకుండా ఏఐటియుసిని విమర్శించడం తప్ప వీరి చేత ఏమీ జరుగడం లేదు, అని ఎద్దేవా చేశారు.

**వారు డిమాండ్ చేసిన ముఖ్య అంశాలు:**

మెడికల్ బోర్డు ఏడు నెలలుగా నిర్వహించకపోవడం వలన అనారోగ్య కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు; వెంటనే నిర్వహించాలి.

**సొంత ఇల్లు పథకంను అమలు చేయాలి.**

మారుపేర్ల మీద ఉన్న విజిలెన్స్ కేసులను పరిష్కరించి వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలి. అలవెన్స్‌లపై ఇన్‌కమ్ ట్యాక్స్‌ను యాజమాన్యమే భరించాలి (కోలిండియా విధంగా). డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరోసారి అవకాశం ఇవ్వాలి. 150 మస్టర్ల సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలి. జూనియర్ అసిస్టెంట్ పరీక్షను త్వరగా నిర్వహించాలి. మెడికల్ అన్‌ఫిట్ కార్మికుల పిల్లలకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలి. కొత్తగూడెం రీజియన్‌లోని వీకే కోల్ మైన్, జేకే ఓపెన్ కాస్ట్ ఎక్స్టెన్షన్‌లను శాశ్వత ఉద్యోగులతో నడపాలి. ఓవర్‌మెన్ ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్న మైనింగ్ సర్దార్లకు డిఎంహెచ్ ప్రమోషన్ కల్పించాలి. ఏఐటియుసి నాయకులు యాజమాన్యాన్ని హెచ్చరిస్తూ, మా డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర ఆందోళనలు, అవసరమైతే నిరవధిక సమ్మె కూడా చేస్తాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్. వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, ఎం. చక్రపాణి, కె. శ్రీనివాసరావు, సయ్యద్ సోహేల్, సిద్దమల్ల రాజు, సిర్ర మల్లికార్జున్, గండి ప్రసాద్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, గొడిశల నరేశ్, బండి మల్లేష్, రెడ్డి వెంకట స్వామి, ఇజ్జగిరి రాజు, దాసరి శ్రీనివాస్, దాసరి అనిల్, వేముల అశోక్, మైన్స్, సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# సమ్మక్క జాతర ఏర్పాట్లు వేగవంతం

- **ఐదు కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అంకురార్పణ**
- **సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్ సహకారంతో ఏర్పాట్లు**




**పెద్దపల్లి, నవంబర్ 6 (డీడీ9 వార్త):**

రామగుండం నియోజకవర్గంలోని జనగామ శివారు గోదావరి ఒడ్డున జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను ఈసారి అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. జాతర అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతూ సుమారు ఐదు కోట్ల రూపాయలతో ఏర్పాట్లకు అంకురార్పణ చేశారు. జాతర ఏర్పాట్లను డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో అధికారులు కసరత్తు మొదలుపెట్టారని సమ్మక్క జాతర ఆలయ కమిటీ చైర్మన్ పిన్నింటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ పనుల కోసం సింగరేణి మూడు కోట్లు, ఎన్టీపీసీ 57 లక్షలు, ఆర్ఎఫ్‌సిఎల్ 35 లక్షలు మంజూరు చేశాయని చెప్పారు. మిగతా అవసరాలకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ చొరవ చూపుతున్నదన్నారు. జాతర ప్రాంగణం రూపురేఖలు మారిపోతున్నాయని, విద్యుత్, రహదారులు, నీటి సదుపాయాలు, భక్తుల వసతి గృహాల నిర్మాణం వేగవంతం అవుతున్నాయని తెలిపారు. రామగుండం నగర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకులు దీటి బాలరాజు, పోలాస శ్రీనివాస్ పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆకాంక్ష మేరకు సమ్మక్క జాతరను రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపే విధంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మోహన్ రెడ్డితో పాటు పలువురు స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల సాధనకై పోరాటం : జిల్లా కేంద్రంలో మౌన దీక్ష

**నిజామాబాద్, నవంబర్ 06(డిడి9 వార్త) :**



బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ నాయకత్వంలో బీసీ రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలు చేయాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి గురువారం జిల్లా కేంద్రంలో మౌన దీక్ష నిర్వహించారు. వినాయక నగర్‌లోని మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం వద్ద బీసీ నాయకులు, కార్యకర్తలు నిలబడి తమ నిరసనను వ్యక్తం చేశారు. దీక్ష అనంతరం సుధాకర్ మాట్లాడుతూ.. బీసీ జేఏసీ రాష్ట్ర కో చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు ఈ రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపట్టినట్లు తెలిపారు. బీసీలకు న్యాయబద్ధంగా దక్కాల్సిన హక్కులు, వాటా లభించే వరకు తమ పోరాటం ఆగే ప్రసక్తే లేదని ఈ విషయంలో ఏమాత్రం రాజీ పడబోమని ఆయన గట్టిగా ప్రకటించారు. ఈ నిరసనలో సత్య ప్రకాశ్, రవీందర్, దేవేందర్, శంకర్, అజయ్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# యువత కోసం ప్రత్యేక సైబర్ అవగాహన సదస్సు

**తిరుమలాయపాలెం నవంబర్ 6 ( డి డి 9 వార్త )**




సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్య కలిగించేదిగా తిరుమలాయపాలెం పోలీసులు ముందడుగు వేశారు. పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని క్రాస్ రోడ్డు ట్రైబల్ వెల్ఫేర్ కాలేజీలో విద్యార్థులకు యువత కోసం ప్రత్యేక సైబర్ అవగాహన సదస్సులు నిర్వహించారు .ఈ సందర్భంగా తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగాయని మల్టీ లెవెల్ మార్కెటింగ్ ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్స్ ఫ్రాడ్లు బ్యాంకు ఓటీపీ మోసాలు ఫేక్ లింకులు వంటి పద్ధతిలో ప్రజలను మోసం చేస్తున్నారు ఈ తరహా మోసాల నుంచి తప్పించుకోవాలంటే అప్రమత్త తప్ప మరో మార్గం లేదని హెచ్చరించారు. అలాగే తెలియని లింకులు బుక్ చేయకూడదు వ్యక్తిగత వివరాలు బ్యాంకు లేదా సమాచారం ఎవరికి ఇవ్వకూడదు ఏదైనా సైబర్ మోసానికి గురైె వెంటనే సైబర్ హెల్ప్ లైన్ 19 30కు కాల్ చేయాలి లేదా డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యూ సైబర్ క్రైమ్ గివ్ ఇన్ వెబ్సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ సదస్సులో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని సైబర్ భద్రతపై ప్రశ్నలు అడిగి అవగాహన పొందారు పోలీసులు సైబర్ నేరాలు కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అనిత , పుల్లయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యా ప్రగతిలోముందడుగు__పిండిప్రోలు జూనియర్ కళాశాల ఓజేటి కార్యక్రమం

**తిరుమలాయపాలెం నవంబర్ 6 ( డి డి 9 వార్త )**

తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన విద్యార్థుల ప్రయోగిక నైపుణ్యాల అభివృద్ధికి పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ విభాగం నూతన దిశగా అడుగులువేస్తుంది. ప్రస్తుత విద్యా సంవత్సరానికి అనుగుణంగా నిర్వహిస్తున్న ఆంధ్ర జాబ్ ట్రైనింగ్ ఓజేటి కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు తమ విద్యార్థులను కోర్సులకు సంబంధించిన వివిధ సేవా సంస్థల కార్యాలయాలు, పరిశ్రమల వద్ద తీసుకువెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తమ చదువుతోపాటు ప్రాక్టికల్ పరిజ్ఞానం ని కూడా పొందుతూ భవిష్యత్తులో ఉపాధికి దారితీసే నైపుణ్యాలను అలవర్చుకుంటున్నారు.

ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ పుస్తక జ్ఞానంతో పాటు ప్రయోగిక పరిజ్ఞానం కూడా విద్యార్థుల అభివృద్ధికి ఎంతో అవసరం అందుకే ఓజేటి కార్యక్రమాల ద్వారా వారు నేర్చుకుంటున్నారు విషయాలను ప్రత్యక్షంగా అనుభవించాలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు తో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఉపాధికి ఉపయోగపడే అనుభవం లభించిందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ అధ్యాపకులు చంద్రమౌళి ఎన్ఎస్ఎస్ పిఓ నారాయణరావు అధ్యాపకే తరులు గోగినపల్లి వీరభద్రం చామకూరి ఉపేందర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలపై సిఆర్ఎం బృందం సమీక్ష

- **జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సంతృప్తి వ్యక్తం చేసిన కేంద్ర బృందం**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 6, డిడి9 వార్త**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం సిఆర్ఎం (కామన్ రివ్యూ మిషన్) బృందం జిల్లా ఆరోగ్య కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా ఆరోగ్య వ్యవస్థ, జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, వైద్య సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా సిఆర్ఎం బృంద సభ్యులు డా. గురిందర్ బీర్ సింగ్, అడ్వైజర్ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలు, ముఖ్యంగా మాతా, శిశు ఆరోగ్యం, వ్యాధి నియంత్రణ, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణ, వైద్య సదుపాయాల మెరుగుదలపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తున్నారని, ఆరోగ్య సేవల నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని బృందం అభిప్రాయపడింది. సిఆర్ఎం బృందం జిల్లాలో ఐదు రోజులపాటు పర్యటించి, జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి కొత్తగూడెం, ఎంసిహెచ్ ఈ.రామవరం, ఏరియా ఆసుపత్రి భ ద్రాచలం, సిహెచ్సి చర్ల, ఇల్లందు, గుండాల, ఎస్ఎన్పురం, సుజాతనగర్, యుపిహెచ్ సి శేఖర్ బంజరా, రామవరం, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లు లచ్చగూడెం, ముత్తాపురం, నమిడిగూడెం, ధన్బాద్, చాతకొండ, తెగడ, దానవాయిపేట తదితర ఆరోగ్య కేంద్రాలు, అలాగే టీ హబ్ కొత్తగూడెం, సెంట్రల్ మెడిసిన్ స్టోర్, క్రిటికల్ కేర్ బ్లాక్ కొత్తగూడెం కేంద్రాలను సందర్శించి ఆరోగ్య సేవలను పరిశీలించింది. బృంద సభ్యులు తమ పరిశీలన వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో వివరించారు. వైద్య సిబ్బందికి తరచూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పిలు సమర్థవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ సిఆర్ఎం బృందం చేసిన సూచనలను సత్వరమే అమలు చేయాలని, జిల్లా ఆరోగ్య సేవల నాణ్యతను మరింత బలోపేతం చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపు, వైద్య సేవల సులభ ప్రాప్యత, మరియు అన్ని స్థాయిల్లో సమన్వయం కలిగి కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన సూచించారు. జిల్లా ఆరోగ్య సిబ్బంది కృషితో జిల్లా ఆరోగ్య వ్యవస్థ మరింత పటిష్టంగా ముందుకు సాగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కొత్త ప్రమాణాలు సాధించాలన్నదే లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. సిఆర్ఎం బృందంలో, డా. బి. వెంకట శివారెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మంగళగిరి, డా. అజయ్ పాండే, అసిస్టెంట్ ప్రొఫెసర్ పీఆర్సీ లక్నో, డా. అంకిత కాంకర్య – అసిస్టెంట్ ప్రొఫెసర్ PGIMER చండీగఢ్, డా. అనర్ సింగ్, డా. కల్పనా భవానియ, సీనియర్ కన్సల్టెంట్ సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయలక్ష్మి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సైదులు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మధువరన్, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ స్పందన, డాక్టర్ తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కాఫెడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆరోగ్య పట్ల అవగాహన సదస్సు, మరియు ప్రోటీన్ పౌడర్, పండ్లు, పంపిణీ




**నవంబర్ 6 డిడి 99 వార్త వెంకటాపు-రం (నూగురు).**

వెంకటాపురం మండల కేంద్రంలోని ఆలుబాక ఏదిర గ్రామంలో, కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆయా గ్రామా ల్లో ఉన్నటువంటి 150 గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, ఆరోగ్య పట్ల అవగాహన కల్పించారు. అలాగే ప్రోటీన్ పౌడర్,పండ్లు ,పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకటాపురం ప్రభుత్వ వైద్య అధికారి మొబైల్ డాక్టర్ భాస్కర్ (ఎం సి హెచ్) కాఫెడ్ స్వచ్ఛంధ ఈ డైరెక్టర్ లూర్థు రాజు హాజరు కావడం జరిగింది. ముందుగా ప్రోటీన్లు మన శరీరానికి అవసరమై నా పోషకాలు అవి శరీరం కణజాలం యొక్క భాగంలో ఒకటి మరియు ఇంధన వనరులుగా కూడా బాగా పని చేస్తాయి. యొక్క ప్రోటీన్ లో, కార్బన్ హైడ్రేట్లు, వలే అదే శక్తి సాంద్రతను కలిగి ఉంటాయి. ప్రోటీన్లు , పండ్లు, తీసుకోవటం వలన చాలా ఆరోగ్యంగా ఉంటారని. చెప్పడం జరిగింది. గర్భిణి స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వైద్యాధికారి భాస్కర్ మాట్లాడుతూ ఆరోగ్యమైన శిశువు కొరకు అన్ని కలిసిన పౌష్టిక ఆహారము అనగా ఎక్కువ పాలు, పండ్లు, ఆకుకూరలు పప్పు, మాంసము, చాపలు ఎక్కువ తీసుకోవాలని మీరు ముందు మీరు ఆరోగ్యంగా ఉండాలి మీరు ఆరోగ్యంగా ఉంటేనే కడుపులో ఉన్న బిడ్డ ఆరోగ్యం ఉంటదని చెప్పడం జరిగింది. బాలింతలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, త్వరగా కోలుకోవడానికి సరైన విశ్రాంతి తీసుకోవాలని, పోషకాహారం తినాలి మరియు శుభ్రతను పాటించాలి. వ్యక్తిగత పరిశుభ్రత పాటించటం. బిడ్డకు పాలు పట్టేటప్పుడు సరైన జాగ్రత్తను తీసుకోవాలని కుటుంబ సభ్యుల సహాయం కూడా తీసుకోవాలని అలాగే వైద్యుని సూచనలు పాటించాలని చెప్పడం జరిగింది. కాఫెడ్ సంస్థ డైరెక్టర్ లూర్డు రాజు గారి ఆదేశాల మేరకు ఈ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండలం ఏదిర వైద్య అధికారి పవన్, సూపర్వైజర్ కోటిరెడ్డి , వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది హనుమంత్ ,వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది కామేష్ , మండలాల యానినేటర్స్ ప్రశాంత్ . నరేష్.భాస్కర్, అకౌంటెంట్ సుజల, స్వరూప, రమాదేవి, ఉష, ఇందిరా, పద్మ, ఏఎన్ఎం ధనలక్ష్మి కిష్ణవేణీ లక్ష్మీ వెంకటరమణ ఆశా వర్కర్లు బాలింతలు, గర్భిణీ స్త్రీలు పాల్గొనడం జరిగింది.

## క్రమశిక్షణ పేరుతో కార్మికులను బలి చేయొద్దు!

- **అవినీతి అధికారులను శిక్షించాలి – సింగరేణిలో రాజకీయ జోక్యం అరికట్టాలి**
- **ప్రభుత్వం నుంచి 48 వేల కోట్లు వసూలు చేయాలి – సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు**





**పెద్దపల్లి, నవంబర్ 6 (డీడీ9 వార్త):**

సింగరేణిలో క్రమశిక్షణ పేరుతో కార్మికులను బలి చేయొద్దని, క్రమశిక్షణ పై నుంచి కింద దాకా సమానంగా అమలు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు యాజమాన్యాన్ని హెచ్చరించారు. గురువారం పీకే2తో పాటు వివిధ విభాగాల్లో ఫిట్ మీటింగ్‌లలో పాల్గొని ఆయన మాట్లాడారు. సింగరేణిలో అనారోగ్యంతో ఉన్న కార్మికులు 16 లేదా 20 మస్టర్లు చేయాలని, సంవత్సరం మొత్తం 100 నుండి 150 మస్టర్లు కలిగి ఉండాలని యాజమాన్యం చెప్పడం అన్యాయమని ఆయన విమర్శించారు. క్రమశిక్షణ పేరుతో కార్మికులపై స్వారీ చేయడం సరికాదు... అవినీతిపరులు మాత్రం బాగానే ఉన్నారు అని మండిపడ్డారు. సింగరేణిలో అవినీతి అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, అనేక కుంభకోణాలు జరిగాయని, వాటి వెనుక ఉన్న వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోయిందని, దానిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. గైర్హాజరు పేరుతో కార్మికులను బెదిరించడం మానుకోండి. సంస్థలో క్రమశిక్షణా లోపం ఉంటే అది కేవలం కార్మికుల వల్లే కాదు... పై స్థాయి అధికారుల వల్ల కూడా జరుగుతోంది అని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే సంస్థలో అనేక యంత్రాలు పాడైపోతున్నాయని, 24 గంటలు పని చేయాల్సిన యంత్రాలను సరిగా ఉపయోగించుకోవడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రూ.48,000 కోట్ల బకాయిలు చెల్లించకపోవడం వల్ల సంస్థకు నష్టమవుతోందని, వాటిని వసూలు చేసి కొత్త యంత్రాలను కొనుగోలు చేసి ఉత్పత్తి పెంచాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏరియా అధ్యక్షులు, కార్యదర్శులు మాచారపు లక్ష్మణరావు, వల్లూరు వెంకటరత్నం, వై. రామ్మూర్తి, నంద ఈశ్వరరావు, కొడిశాల రాములు, సాయి కృష్ణ, ముత్యాల సుమన్, విల్సన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి

- **13.75 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి**
- **భారీ వర్షా ల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలి**
- **రక్షణ పెంపుదలకు మరింత కృషి అవసరం**
- **మైనింగ్ తో పాటు అన్ని శాఖల అధికారులు బాగా పనిచేయాలి**
- **ఏ పని పెండింగ్ లో ఉండకూడదు**
- **పనితీరులో అలసత్వాన్ని సహించేది లేదు**
- **అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో ప్రత్యేక సమీక్షలో సీఎండీ ఎన్. బలరామ్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 6, డిడి 9 వార్త**

ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల తొలి అర్థ సంవత్సరంలో అన్ని విభాగాల్లో కొంచెం వెనకబడి ఉన్నామని, ఇప్పుడు వర్షాలు పూర్తిగా తగ్గిపోయినందున ఉత్పత్తిని గణనీయంగా పెంచి లోటును భర్తీ చేసుకొని లక్ష్యాలు సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లతో పాటు అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో విడివిడిగా సమావేశమై ఏరియాల వారీగా ఉత్పత్తి, రవాణా వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలలో సాధించాల్సిన 72 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యానికి గాను రోజుకు రెండు లక్షల నలభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే రోజుకు కనీసం 13 లక్షల 75 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాల్సి ఉంటుందని ఆదేశించారు. రక్షణ తో కూడిన ఉత్పత్తి కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని ఆదేశించారు. సింగరేణి సంస్థ వివిధ వ్యాపార విస్తరణ చర్యలు తీసుకున్నప్పటికీ ప్రధాన వ్యాపారం బొగ్గు ఉత్పత్తి కనుక దీని మీద అందరూ శ్రద్ధ పెట్టాలన్నారు. మైనింగ్ తో పాటు పర్సనల్, రక్షణ, తదితర అధికారులు కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్ లో లేకుండా అన్ని పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తుండాలన్నారు. నిబంధనల ప్రకారం ఏ ఏ అధికారికి లేదా ఉద్యోగికి ఏ అవకాశాలు రావాలో అవి వారు పొందే విధంగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. సింగరేణి సంస్థను సంపూర్ణంగా ప్రమాదరహిత కంపెనీ గా రూపుదిద్దాలని నిర్ణయించుకున్నామని, కానీ గత ఏడాది దురదృష్టవశాత్తు మూడు మరణాలు సంభవించాయని, ఈ ఏడాది ఒక్క మరణం కూడా జరగకుండా ప్రమాదాలను నివారించడానికి అందరు అధికారులు కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో తనిఖీలు పెంచాలని సూచించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయన సమీక్ష నిర్వహించారు. కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించి అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో వచ్చే మార్చి కల్లా కనీసం ఆరు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు. అలాగే మిగిలిన కొత్త గనులకు ఇంకా సాధించవలసి ఉన్న అవసరంపై ప్రత్యేక




దృష్టి సారించాలని ఈ ఏడాది మొత్తం నాలుగు గనులు ప్రారంభించుకోవాలన్నారు. ఇప్పటివరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాత్రమే ఏరియాల జనరల్ మేనేజర్లతో నెలవారి సమీక్ష కార్యాక్రమాలను నిర్వహించిన చైర్మన్ ఈసారి ప్రత్యక్షంగా అన్ని ఏరియాల జీఎంలను సమావేశానికి రప్పించి సంబంధిత డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జీఎంల సమక్షంలో సుదీర్ఘంగా, కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాల అవసరాలకు సంబంధించిన కొన్ని నిర్ణయాలు అప్పటికప్పుడే తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం. తిరుమల రావు, ఈడి కోల్ మూమెంట్ బి. వెంకన్న, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ పరిగేన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మార్కెటింగ్ టి. శ్రీనివాస్ ఇంకా వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లు ప్రత్యక్షంగానూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ – ఐటిడిఏ పీఓ బి రాహుల్

**భద్రాచలం, నవంబర్ 06 (డిడి9 వార్త):**

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు రెండు నెలల పాటు ఉచిత శిక్షణను వసతి, భోజన సౌకర్యాలతో అందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ తెలిపారు.

డ్రోన్ సర్వీస్ టెక్నిషియన్, గెస్ట్ సర్వీస్ అసోసియేట్ (ఫ్రంట్ ఆఫీస్) ఎలక్ట్రానిక్ హార్డ్వేర్ అసెంబ్లీ ఆపరేటర్ (కంప్యూటర్ హార్డ్వేర్) కోర్సుల్లో శిక్షణ ఇచ్చి, అనంతరం ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

**- కోర్సుల అర్హత వివరాలు**

డ్రోన్ సర్వీస్ టెక్నీషియన్: డిగ్రీ ఉత్తీర్ణులు, వయసు 20-30 సంవత్సరాలు.

గెస్ట్ సర్వీస్ అసోసియేట్ (ఫ్రంట్ ఆఫీస్): 10వ తరగతి లేదా అంతకు పై చదువులు, వయసు 18-30 సంవత్సరాలు.

ఎలక్ట్రానిక్ హార్డ్వేర్ అసెంబ్లీ ఆపరేటర్: డిప్లొమా/ఐటిఐ, వయసు 18-30 సంవత్సరాలు.

ఆసక్తి గల గిరిజన నిరుద్యోగులు ఆధార్, విద్యా సర్టిఫికెట్లు, కుల ధృవీకరణ పత్రాల జిరాక్స్‌లతో ఈ నెల 7 నుంచి 17వ తేదీ వరకు ఐటిడిఏ భద్రాచలం భవిత సెల్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రాజెక్ట్ అధికారి సూచించారు.





# సాదాబైనామా దరఖాస్తులు పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలి : సబ్ కలెక్టర్ వికాస్ మహతో

**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 06(డిడి9 వార్త) :**

భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన సాదాబైనామా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలనీ బోధన్ డివిజన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సాలూర తహసీల్దార్ శశి భూషణ్ కు సూచించారు. సాలూర మండల తహశీల్ కార్యాలయాన్ని ఆయన గురువారం సందర్శించారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించిన సాదాబైనామ దరఖాస్తుల పురోగతిని సమీక్షించారు. అనంతరం తహశీల్దార్‌కు ఆమోదించబడిన మరియు తిరస్కరించబడిన దరఖాస్తులు విడివిడిగా సిద్ధం చేసి, వాటిని తక్షణమే సబ్ కలెక్టర్ కార్యాలయానికి భౌతికంగా సమర్పించాలని ఆదేశించారు. తదుపరి ఉన్నత స్థాయి చర్యల కోసం ఈ దరఖాస్తుల వివరాలను తహశీల్దార్ లాగిన్ నుండి సబ్ కలెక్టర్ లాగిన్‌కు ఆన్‌లైన్‌లో ఫార్వార్డ్ చేయాలని స్పష్టం చేశారు.

# సంపూర్ణ అక్షరాస్యత సాధన వైపు అడుగులు

**వాజేడు నవంబర్ 6న (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల్ ఆధ్వర్యంలో, విద్యాశాఖ మరియు డీఆర్డీఏ సంయుక్త సమన్వయంతో ఒకరోజు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి తేజవత్ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. మహిళా సంఘాలకు రిసోర్స్ పర్సన్స్ ద్వారా అక్షరాస్యత పై అవగాహన కల్పించే శిక్షణ ఇవ్వబడింది. ఈ కార్యక్రమంలో ఉల్లాస్ మరియు టాస్ జిల్లా సమన్వయకర్త పీర్ల కృష్ణబాబు పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ "అమ్మకు అక్షరమాల అనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అనివార్య కారణాల వల్ల చదువును మానుకున్న మహిళలు మరియు పెద్దవారిని తిరిగి విద్యా మార్గంలోకి తీసుకురావడమే. అక్షరాస్యత ద్వారా వయోజనులను సామాజిక, ఆర్థికంగా ఎదగేలా చేయడం లక్ష్యమని" అన్నారు. ఎంఈఓ తేజవత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల్లో అక్షర జ్యోతులు వెలిగించాలని సంకల్పించిందని, నిరక్షరాస్యత నిర్మూలన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ రూపొందించాయని పేర్కొన్నారు. వాజేడు మండలంలో 1449 మంది లెర్నర్స్ మరియు 177 మంది వాలంటీర్లను గుర్తించామని, ఒక్కో వాలంటీర్‌కు 10 మంది లెర్నర్స్ కేటాయించి, వారికి విద్యను అందించే విధంగా కార్యక్రమాలు అమలు చేస్తామని తెలిపారు.

**ఏపిఎం సతీష్ మాట్లాడుతూ**

మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధన కోసం ప్రత్యేక కార్యచరణతో నిరక్షరాస్యులను గుర్తించి, విద్యాశాఖతో పాటు గ్రామీణ అభివృద్ధి శాఖ సహకారంతో ముందుకు వెళ్తామని తెలిపారు. ఆయన వాజేడు మండలాన్ని సంపూర్ణ అక్షరాస్యత మండలంగా మార్చడమే తమ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉల్లాస్ కోఆర్డినేటర్ పీర్ల కృష్ణ బాబు, మండల విద్యాశాఖ అధికారి తేజవత్ వెంకటేశ్వరరావు, ఏపిఎం సతీష్, సీఆర్పీలు రాజేశ్వరి, సునీత, సీసీలు మల్లీశ్వరి, వెంకటలక్ష్మి, సత్యనారాయణ, అకౌంటెంట్ భవాని, VOAలు మరియు VO పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.





# బాన్సువాడలో మహిళా అదృశ్యం

**బాన్సువాడ,నవంబర్ 06(డిడి9 వార్త) :**

పార్కుకు వెళ్లివస్తాను అనివెళ్ళిన మహిళ అదృశ్యమైన ఘటన బాన్సువాడలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హసీనా బేగం (36)కుటుంబంతో ఖాజాపూర్ గ్రామం కడపల్ మండలం, మెదక్ జిల్లా నుండి వచ్చి బాన్సువాడలో ప్రస్తుత ఇస్లాం పుర కాలనీలో ఉంటూ కూలిపని చేసేవారు. మంగళవారం రోజున మధ్యాహ్నం 12 గంటల సమయంలో బాన్సువాడ శివారులో గల PSR పార్కుకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి, ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆచూకీ గురించి బాన్సువాడ పట్టణంలో మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో అంతట వెతికిన ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో హసీనా బేగం భర్త సాహెబ్ అలీ దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు.





## నిజామాబాద్ అభివృద్ధి : పారిశుధ్యం, ఇళ్లపై కలెక్టర్ సమీక్ష

**నిజామాబాద్, నవంబర్ 06(డిడి9 వార్త) :**

నిజామాబాద్ నగర సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. వార్డు అధికారులు తమ డివిజన్లలోని పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే సమస్యలను గుర్తించి పరిష్కరించగలరని తెలిపారు. నగరంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి, చెత్త సేకరణ వాహనాలు నిత్యం తడి, పొడి చెత్త సేకరించేలా చూడాలని, ఖాళీ స్థలాలను గుర్తించి కంచె ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, 400 చదరపు అడుగుల కంటే తక్కువ స్థలం ఉన్నవారు కూడా జీ +1 పద్ధతిలో ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతి ఉన్న విషయాన్ని లబ్ధిదారులకు విస్తృతంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఐటీడీఏ కొండరెడ్ల అధికారిగా భూక్య గన్య నియామకం

- **కొండరెడ్ల సంక్షేమానికి కృషి చేస్తా: భూక్య గన్య**



**భద్రాచలం, నవంబర్ 6 (డిడి9 వార్త):**

భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని ప్రత్యేకించి కొండరెడ్ల (పీవీటీజీ ప్రత్యేకించి బలహీన గిరిజన సమూహం) విభాగం అధికారిగా భూక్య గన్య నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయగా, ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ములకలపల్లి మండలం తాసిల్దారుగా పని చేస్తున్న భూక్య గన్య, భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో ఖాళీగా ఉన్న కొండరెడ్ల విభాగం పోస్టులో కొండరెడ్ల గిరిజనుల సంక్షేమ అధికారిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా భూక్య గన్య మాట్లాడుతూ, ఐటీడీఏ కొండరెడ్ల విభాగం అధికారిగా బాధ్యతలు తీసుకున్నానని తెలిపారు. మారుమూల ప్రాంతాలలో నివసించే కొండరెడ్ల గిరిజనుల కుటుంబాలకు నావంతు సహకారం అందించి, వారి అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. కొండరెడ్ల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటం తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## సాలూర జెడ్పీహెచ్ఎస్ లో తాత్కాలిక యోగ టీచర్ దరఖాస్తుకు ఆహ్వానం

**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 06(డిడి9 వార్త) :**

సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా ఉపాధ్యాయుడు/ఉపాధ్యాయురాలు పోస్టుకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు రాజీ మంజూష గురువారం ప్రకటనలో కోరారు. ఈ నియామకం కేవలం ఐదు నెలల కాలానికి మాత్రమే ఉండి, పూర్తిగా తాత్కాలిక పద్ధతిలో పని చేయవలసి ఉంటుందని తెలిపారు. యోగా టీచర్‌గా పనిచేయడానికి ఆసక్తి అర్హత గల అభ్యర్థులు తమ ధ్రువపత్రాలతో పాఠశాల పని వేళలలో సంప్రదించాలని కోరారు.

## రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి

- **పనితీరులో అలసత్వం అస్సలు వద్దు!**
- **జీఎంలకు బలరామ్ హెచ్చరిక – ఒక్క ఫైల్ కూడా పెండింగ్‌లో ఉండకూడదు**
- **అన్ని ఏరియాల జీఎంలతో ప్రత్యేక సమీక్ష సమావేశం**




**పెద్దపల్లి, నవంబర్ 6 (డీడీ9 వార్త):**

ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల కారణంగా తొలి అర్ధ సంవత్సరంలో ఉత్పత్తి తగ్గిందని, ఇప్పుడు వర్షాలు తగ్గిన నేపథ్యంలో ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు కృషి చేయాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు సూచించారు. గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఆయన డైరెక్టర్లు, కార్పొరేట్ విభాగాల జీఎంలతో పాటు అన్ని ఏరియాల జీఎంలతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

**సమీక్ష సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ...**

నవంబర్‌లో 72 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యం ఉంది. రోజుకు కనీసం 2.4 లక్షల టన్నుల ఉత్పత్తి-రవాణా జరగాలి. అదేవిధంగా రోజువారీగా 13.75 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి అని ఆదేశించారు.

**రక్షణతో కూడిన ఉత్పత్తిపై దృష్టి**

ఉత్పత్తి ఎంత ముఖ్యమో, రక్షణ అంతే ముఖ్యమని గుర్తుంచుకోవాలి. గత ఏడాది మూడు ప్రాణనష్టాలు సంభవించాయి. ఈ ఏడాది ఒక్క ప్రమాదం కూడా జరగకూడదు. భూగర్భ గనుల్లో తనిఖీలు పెంచి ప్రమాదరహిత సంస్థగా సింగరేణిని తీర్చిదిద్దాలి," అని తెలిపారు.

**అలసత్వం సహించేది లేదు**

పర్సనల్, రక్షణతో సహా అన్ని శాఖలు సమన్వయంగా పని చేయాలని సూచించిన ఆయన, "ఏ ఒక్క పని పెండింగ్‌లో ఉండకూడదు. ఫైళ్లు ఆలస్యమైతే కఠిన చర్యలు తప్పవు. అలసత్వాన్ని సహించేది లేదు," అని హెచ్చరించారు.

**కొత్త గనులపై దృష్టి**

కొత్త ప్రాజెక్టుల పురోగతిని సమీక్షిస్తూ, కొత్తగూడెం వీకే ఓపెన్‌కాస్ట్ గనిలో మార్చి నాటికి కనీసం 6 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాలి అని ఆదేశించారు. అలాగే ఈ ఏడాది నాలుగు కొత్త గనులు ప్రారంభించాలనే లక్ష్యాన్ని గుర్తుచేశారు.

**ప్రత్యక్ష సమీక్ష**

ఇప్పటివరకు వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా మాత్రమే సమీక్షలు నిర్వహించిన సీఎండీ, ఈసారి అన్ని ఏరియాల జీఎంలను ప్రత్యక్షంగా రప్పించి కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. ఏరియాల అవసరాలపై స్థలంలోనే పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం. తిరుమలరావు, ఈడీ కోల్ మూవ్‌మెంట్ బి. వెంకన్న, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ పరిగేన్, కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్ జీఎం టి. శ్రీనివాస్, అలాగే విభిన్న కార్పోరేట్ విభాగాల అధికారులు ప్రత్యక్షంగానూ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## నేతాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం

- **200 మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు**
- **ఉచితంగా మందులు పంపిణీ**




**బూర్గంపాడు నవంబర్ 6 (డిడి 9 వార్త )**

భద్రాచలం పట్టణంలోని నేతాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలం రెడ్డిపాలెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రెడ్డిపాలెంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

ఈ ఉచిత వైద్య శిబిరంలో, అపారమైన అనుభవం కలిగిన ప్రముఖ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ పాల్గొని రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు.

ఈ సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ జగ్గిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఈ శిబిరంలో సుమారు 200 మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసించే పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను, అధునాతన వసతులను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతోనే భద్రాచలంలో నేతాజీ హాస్పిటల్‌ను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. హాస్పిటల్ అందిస్తున్న సేవలను వివరిస్తూ, హాస్పిటల్ నందు ఎల్లప్పుడూ అనుభవం కలిగిన లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాసరావు గడ్డం, అలాగే ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు, ఆర్థోపెడిక్ డాక్టర్ హేమంత్ కాకర్ల ప్రతిరోజు అందుబాటులో ఉంటారని తెలిపారు.

మా నేతాజీ హాస్పిటల్ లాప్రోస్కోపిక్ సర్జరీ విభాగంలో చిన్న ఆపరేషన్లు, పెద్ద ఆపరేషన్లు, గర్భాశయంలో గడ్డలు, నీటి బుడగలు, 24 గంటల నొప్పి కు లాప్రోస్కోపిక్ సర్జరీలు, గ్యాస్ సంబంధిత సమస్యలకు చికిత్స చేయబడును. దానితో పాటు ఆర్థోపెడిక్ విభాగంలో అన్ని రకాల ఫ్రాక్చర్‌లకు , మోకాలు అరిగిన వారికి మోకీలు మార్పిడి ఆపరేషన్లు చేయబడును అని తెలిపారు. ఆ హాస్పిటల్ లో 24 గంటలు అన్ని రకాల ఆర్థోపెడిక్ ఎమర్జెన్సీ కేసులకు మరియు లాప్రోస్కోపిక్ సర్జరీ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్ డాక్టర్ మర్లపాటి నరసింహారెడ్డితో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**భద్రాచలం, నవంబర్ 06 (డిడి9 వార్త):**

గిరిజనుల హక్కుల కోసం పోరాడిన మహానేత భగవాన్ బిర్సా ముండా భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో గిరిజనుల గర్వకారణమని, నవంబర్ 15న జరగనున్న "జనజాతి గౌరవ దివస్" వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ మహేష్ ఠాకూర్ ఆదేశించారు. దేశవ్యాప్తంగా బిర్సా ముండా జయంతి ఉత్సవాల నిర్వహణపై గురువారం న్యూఢిల్లీలోని శాస్త్రి భవన్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ తరపున భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ జూమ్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ ఠాకూర్ మాట్లాడుతూ నవంబర్ 1 నుంచి 15 వరకు అన్ని విద్యాసంస్థల్లో యోగా, క్రీడలు, ప్రార్థన, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, క్విజ్ పోటీలు వంటి కార్యకలాపాలను ప్రతిరోజూ ఒక్కటి చొప్పున నిర్వహించాలని సూచించారు. నిర్వహించిన కార్యక్రమాల ఫోటోలను గ్రూప్‌లో పంపాలని, అవి బిర్సా ముండా ఆదిప్రసారన్ పోర్టల్‌కు అప్‌లోడ్ చేయనున్నట్లు తెలిపారు. జయంతి సందర్భంగా గిరిజన మహోత్సవం, నృత్య పోటీలు, గాన పోటీలు, వృక్షారోపణ, ఆరోగ్య శిబిరాలు, స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాంజలి వంటి కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర శాఖ సూచనలు ఇచ్చినట్లు వెల్లడించారు.

# పెండింగ్ కేసులను త్వరగతిన అమలుపరచాలి

- **జిల్లా అధికారులతో సమీక్ష సమావేశంలో న్యాయమూర్తి పాటిల్ వసంత్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో న్యాయ మూర్తులు సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ పెండింగ్ కేసులలో త్వరితగతీన సాక్షులను కోర్టుల వారీగా తీసుకొని రావాలని, స్పీడు డిస్పోజల్ కు సహకరించాలని, వారంట్ పెండింగ్ లో ఉన్న కేసులలో వారంట్ లు త్వరితగతిన అమలు పరచాలని సూచించారు. అదేవిధంగా చెక్కు బౌన్స్ కేసులలో ఫిర్యాదుదారుల సహకారంతో అట్టి వారెంట్ లను అమలుపరచాలని ,వర్షాలు అధికంగా కురుస్తున్నందున ఇల్లందు, మణుగూరు కోర్టు కాంపౌండ్ లను పరిశీలించాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత మాట్లాడుతూ ముఖ్యంగా పోక్సో కేసులలో సాక్ష్యం వెంట వెంటనే తీసుకుని రావాలని అందుకు పోలీసు అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అధారిటీ సెక్రటరీ ఎం. రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కే.కిరణ్ కుమార్, మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. సాయి శ్రీ, ఎస్.పి.బిరుదు రాజు రోహిత్ రాజు, జాయింట్ కలెక్టర్ డి. వేణుగోపాల్ ,భద్రాచలం ఏ .ఎస్పీ విక్రాంత్, డిసిఆర్బి డీఎస్పీ ఎం .మల్లయ్య స్వామి, కొత్తగూడెం,పాల్వంచ, మణుగూరు డిఎస్పీలు, ఎక్సైజ్ డిఎస్పి ,ఫారెస్ట్ అధికారులు ,మున్సిపల్ కమిషనర్ సుజాత, అన్ని డివిజన్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు, పాల్గొనగా , ఈ సందర్భంగా ఎస్పీ బిరుదు రాజు రోహిత్ రాజు ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సెప్టెంబర్ 13న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు పరిష్కరించిన ధర్మిలా కోర్టు కానిస్టేబుల్ లకు, కోర్టు లైజాన్ ఆఫీసర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు.







# సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

**నవంబర్ 06 డి డి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అధిపతి గృహం ఆవరణలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతిరావు మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాల పట్ల అవగాహన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసిన, మెసేజ్ పంపిన వాటికి వెంటనే స్పందించవద్దని అన్నారు. ఫోన్లోకి వచ్చే ఓటీపీలు చెప్పాలి అంటూ వచ్చే ఫోన్ కాల్స్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అభయ మిత్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేందుకు సమావేశం నిర్వహించినట్లు తెలియజేశారు.

# నవంబర్ 17 న 'చలో ఢిల్లీ'కి దళితుల పిలుపు

- **దళితుల ఆత్మ గౌరవం, వివక్షపై పోరాటం**
- **దళిత మేధావులు, ఉద్యోగస్తుల వెల్లడి**

**భద్రాచలం, నవంబర్ 6 డిడి9 వార్త**

దళితుల గౌరవం కోసం నవంబర్ 17న ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి యువకులు విద్యార్థులు ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని దళిత మేధావులు, ఉద్యోగస్తులు డాక్టర్ ఉదయ్, డాక్టర్ కౌసన్య, డాక్టర్ కిరణ్, ఈటె రాజేశ్వరరావు, నారపొంగు శ్రీనివాస్, దేపంగి రమణయ్యలు వెల్లడించారు. గురువారం భద్రాచలంలో ఎమ్మార్పీస్ నాయకులు అలవాల రాజా పెరియార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగలు సమాజహితం కోరే వారని, సామాజిక న్యాయం కోసం పోరాటం చేశారని, మాదిగలు అన్ని రంగాల్లో ముందుండాలని, సమాజంలో అంటరానితనాన్ని, అవమానాన్ని వివక్షతను చిన్నతనం నుండే అనుభవించామని, ఈరోజు ఉన్నత స్థానంలో ఉన్నామంటే మహనీలు ఇచ్చిన స్ఫూర్తే కారణమని అన్నారు. డాక్టర్లుగా, ఉద్యోగస్తులుగా ఎన్ని సేవలు చేసిన కులం కారణంగా వివక్షతల గురవుతున్నామని గుర్తు చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు పిలుపులో భాగంగా 2017 న కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొని హక్కుల సాధన కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అప్పటి ప్రభుత్వ అధికార మదానికి, పోలీసులు లాఠీ దెబ్బలకు బలైన మహాజన ఆణి ముత్యం భారతి మాదిగ కు ఘన నివాళులర్పించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఎంఈ ఎఫ్ నాయకులు కోటమర్తి శ్రీనివాస్, దేపంగి రామకృష్ణ, మిరియాల రాము, చెక్క నర్సింహారావు, దేపంగి నర్సింహరావు, ఎంఆర్పిఎస్ నాయకులు కొమ్ము హుస్సేన్, కొమ్మగిరి వెంకటేశ్వర్లు, చెన్నం కృష్ణ, రావులపల్లి ఈశ్వరయ్య, పొడుతూరి శంకర్, మానవహక్కల నేత, వికలాంగుల నాయకులు కిష్టా శ్రీనివాస్, అన్నం సత్తి బాబు, ఎంఎంఎస్ నాయకులు కొప్పుల నాగమణి తదితరులు పాల్గొన్నారు



# నేడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ముట్టడి

- **బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని రేగా పిలుపు**

**మణుగూరు, నవంబర్ 6, డిడి9 వార్త**



కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య పాలనకు నిరసనగా నేడు జిల్లాలోని భద్రాచలం, కొత్తగూడెం, అశ్వరావుపేట, ఇల్లందు, నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు ముట్టడిస్తున్నట్లు బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. జిల్లాలలోని పలు రహదారులు గుంతలమయమై అధ్వాన్నంగా ఎప్పుడూ చూడలేదనీ, నరకానికి మార్గాలుగా మారిన సందర్భంలో ప్రతీ నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందని, అధికారం కోసం అడ్డగోలుగా హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తరువాత ప్రజా సమస్యలు గాలికి వదిలిసారన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా మన బాధ్యత ప్రజల పక్షాన ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం, నిధులు రాబడదాం, మన డిజిటల్ క్యాంపెయిన్ వల్ల బిటిపిఎస్ నుండి 2.50 కోట్లు జిల్లా కలెక్టర్ దగ్గర రోడ్లు బాగుచేయడనికి చెక్ ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇంటి ముందు సైకిల్ మోటార్ల మీద వెళ్ళేవాళ్ళు అనేక మంది బండ్లు కిందపడి దెబ్బలు తగిలి కొంతమంది చనిపోవడం కూడా జరిగిందనీ గుర్తు చేశారు. ఆ రోడ్డును టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు ఇస్తే రెండు సంవత్సరాల తరువాత మన డిజిటల్ క్యాంపెయిన్ ప్రభావంతో బుధవారం పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. అందుకే జిల్లాలో అన్ని రహదారులు బాగయ్యే వరకు మన పోరాటం ఆగేదే లేదన్నారు. నియోజకవర్గాలలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ముట్టడికి జిల్లా పార్టీ పిలుపు నివ్వడం జరిగిందన్నారు. జిల్లాలో డిఎంఎఫ్టి నిధులు పుష్కలంగా ఉంటాయనీ, ఆ నిధులు వచ్చేవరకు పోరాటం ఆపేది లేదన్నారు. మండల, పట్టణ అధ్యక్షులకు రేపు జరిగే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ముట్టడి విజయవంతం చేయాలనీ పిలుపునిస్తున్నారు.

# పర్ణశాల క్రీడామైదాన భూవివాదాన్ని పరిష్కరించాలని డిమాండ్

- **మాజీ సర్పంచ్‌కు న్యాయం చేయాలి**
- **ప్రభుత్వ భూమి సమస్యకు పరిష్కారం ఇంకెన్నాళ్లు -- మల్లు దొర**

**దుమ్ముగూడెం, నవంబర్ 6 (డీడీ9 వార్త)**



పర్ణశాల పంచాయతీ పరిధిలోని 14వ సర్వే నంబర్ ప్రభుత్వ భూమిపై తలెత్తిన వివాదానికి తక్షణ పరిష్కారం చేయాలని మల్లు దొర డిమాండ్ చేశారు. పర్ణశాల మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి గారికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.మూడు సంవత్సరాల క్రితం కలెక్టర్ ఆదేశాల మేరకు ఎమ్మార్వో, ఎంపీడీవో అధికారులు క్రీడామైదానం నిర్మాణం కోసం భూమి సర్వే చేసి అప్పటి సర్పంచ్ కు అందజేశారు. సుమారు ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేసి 90 శాతం పనులు పూర్తి చేసిన అనంతరం, అధికారులు అది సంబంధిత స్థలం కాదని పేర్కొనడం వలన అన్యాయం జరిగిందన్నారు.ఈ వ్యవహారంపై కోర్టును ఆశ్రయించిన మాజీ సర్పంచ్‌కు సమాచారం ఇవ్వకుండానే ఇటీవల భూమి సర్వే చేసి రిపోర్ట్ సిద్ధం చేయడం అనుచితమని మల్లు దొర విమర్శించారు. సర్పంచ్ పెట్టిన ఖర్చు, జరిగిన నష్టం పట్ల ప్రభుత్వం తగిన పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెల్లం హరికృష్ణ, కొమరం బాలూ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం150వ వార్షికోత్సవం అన్ని కార్యాలయాల్లో,విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించాలి

- **భారత జాతీయ గీతం వందేమాతరం సామూహికంగా ఆలపించాలి.**
- **అదనపు కలెక్టర్ రెవెన్యు విక్టర్**

**కామారెడ్డి,నవంబర్ 06(డిడి9 వార్త) :**



రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గానం నవంబర్ 7 శుక్రవారం ఉదయం 10 గంటలకు భారత జాతీయ గీతం “వందేమాతరం” రచయిత శ్రీ బంకిం చంద్ర చటర్జీ ఈ కీర్తి గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో, భారత ప్రభుత్వం ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయించిందని ఈ కార్యక్రమాన్ని IDOC లో ఉదయం 10.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భాన్ని రాష్ట్రవ్యాప్తంగా సముచితంగా స్మరించుకోవడానికి,నవంబర్ 7 శుక్రవారం ఉదయం 10:00 గంటలకు అన్ని కలెక్టరేట్ లో, ప్రభుత్వ కార్యాలయాలో అన్ని విద్యా సంస్థలు ప్రభుత్వ, ప్రైవేట్ లలో సామూహిక గానం ఆలపించి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలనీ అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భారత జాతీయ గీతానికి గౌరవప్రదమైన నివాళి అర్పించడం, దేశభక్తి భావనను బలపరచడం లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొందన్నారు.

# హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

**మణుగూరు, నవంబర్ 6, డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. మణుగూరు మండలం పివి కాలనీకి చెందిన సూరపాక శివకృష్ణ తన ఫిర్యాదులో 2021 ఫిబ్రవరి 6 న తన తండ్రి సూరపాక రామనాథం ను (60) అదే కాలనీకి చెందిన చెవుల సురేష్ , తన వద్ద నిన్న కొన్న మద్యం ఉంది వెళ్లి తాగుదామని సూర్యపాక రామనాథం పల్సర్ బండి మీద రేగులచెరువు వద్దకు తీసుకెళ్లి ఇద్దరూ మద్యం సేవించి న తర్వాత సూరపాక రామనాథమును కర్రతో కొట్టి చంపి, రామనాథం వద్ద ఉన్న 4000 రూపాయల నగదును అతని పల్సర్ బైక్ ను దొంగిలించి తీసుకెళ్లాడని విషయం తెలవగానే తన కుమారుడైన శివకృష్ణ అప్పటి మణుగూరు ఇన్స్పెక్టర్ ఆర్. భాను ప్రకాష్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం చెవుల సురేష్ పై కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు .కోర్టులో 11 మంది సాక్షులను విచారించిన అనంతరము చెవుల సురేష్ పై నేరం రుజువు కాగా, జీవిత ఖైదు, రూ.1500/ జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి ప్రాసిక్యూషన్ నిర్వహించగా , కోర్టు నోడల్ ఆఫీసర్ (ఎస్.ఐ) డి.రాఘవయ్య , కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్ . వీర బాబు ,(కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి . సి.ఎం .అశోక్ లు సహకరించారు.










# గ్రీన్ భద్రాద్రి సేవలు చిరస్మరణీయం: పొదెం వీరయ్య

- **భద్రాచలాన్ని 'హరిత భద్రాద్రి'గా మార్చిన ఘనత వారిదే: రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్**

**భద్రాచలం, నవంబర్ 8 డిడి9 వార్త**

భద్రాచలంలో గ్రీన్ భద్రాద్రి సంస్థ అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు. పట్టణాన్ని ఆకర్షణీయంగా పచ్చదనంతో నింపడంలో గ్రీన్ భద్రాద్రి కృషిని ఆయన కొనియాడారు.

గురువారం భద్రాచలంలోని క్రాంతి విద్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పొదెం వీరయ్య ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, ఒకప్పుడు చెట్ల నరికివేతతో 'కాంక్రీట్ జంగిల్'గా మారిన భద్రాచలం పట్టణాన్ని, గ్రీన్ భద్రాద్రి సంస్థ గత 14 సంవత్సరాలుగా నిరంతర కృషి, పెద్ద మొక్కల పెంపకం మరియు సంరక్షణ ద్వారా నేడు పచ్చని భద్రాద్రిగా మార్చిందని ఆయన ప్రశంసించారు. అట్టి ఘనత పూర్తిగా గ్రీన్ భద్రాద్రిదేనని పేర్కొన్నారు.

విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడం అనేది గొప్ప విషయమని అభిప్రాయపడ్డారు. ఈ బృహత్తర కార్యక్రమం వెనుక ఎంతో కృషి ఉందని, భద్రాచల పట్టణ ప్రజలకు, సీతారాముల దర్శనానికి విచ్చేసే భక్తులకు చల్లటి నీడని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించిన గ్రీన్ భద్రాద్రికి ఆయన అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో గ్రీన్ భద్రాద్రి మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ, భద్రాచల పట్టణాన్ని మనమందరం కలిసి 'హరిత భద్రాద్రి'గా మారుద్దామని పిలుపునిచ్చారు. ఈ సమాజహిత కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని పొదెం వీరయ్య తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, క్రాంతి విద్యాలయం కరస్పాండెంట్ సోమరౌతు సమత, గ్రీన్ భద్రాద్రి పాస్ట్ ప్రెసిడెంట్లు జి. యస్. శంకర్ రావు, కామిశెట్టి కృష్ణార్జున రావు, తిప్పన సిద్దులు, డాక్టర్ విజయ రావు, డాక్టర్ శివరామ కృష్ణ ప్రసాద్, కె. వాణ్ రామ్, ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ పరిమి శ్రీనివాసరావు, తమ్మళ్ళ వెంకటేశ్వరరావు, కోలపూడి వరుణ్, వాసిరెడ్డి సాంబశివరావు, రామ్ మోహన్ రెడ్డి, రామలక్ష్మి, ఆదిత్య పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఫ్లెక్స్ ప్రింటింగ్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు ప్రారంభం

**నవంబర్ 6, భద్రాచలం (డిడి9 వార్త):**

శ్రీ సీతారామ చాంబర్స్ కామర్స్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, భద్రాచలం ఫ్లెక్స్ ప్రింటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం ను అసోసియేషన్ అధ్యక్షులు విజ్జిగిరి రాజా కిరణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

సభ్యత్వ నమోదు ప్రక్రియలో భాగంగా, రాజా కిరణ్ సభ్యులకు అవసరమైన పత్రాలు, వివరాలను తెలియజేశారు. శ్రీ సీతారామ చాంబర్స్ కామర్స్ ఎన్నికలలో పాల్గొనేందుకు వీలుగా, ఈ నెల 13వ తేదీలోగా సభ్యత్వాలను పూర్తి చేసి, చాంబర్స్ కామర్స్ కమిటీకి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కొలిపాక నరసింహస్వామి, కోశాధికారి బూరి రాధాకృష్ణతో పాటు సభ్యులు విజయ్, దూది సతీష్, ఎస్. కే నజీర్, శివ తదితరులు పాల్గొన్నారు. ఫ్లెక్స్ ప్రింటింగ్ అసోసియేషన్ సభ్యులు చాంబర్స్ ఎన్నికల్లో చురుకైన పాత్ర పోషించేందుకు ఈ సభ్యత్వ నమోదు దోహదపడుతుందని అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు.



# కళ్ళుండి చూడలేని గుడ్డిది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం

- **ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఎస్ఎఫ్ఐ నిరసన**

**భద్రాచలం నవంబర్ 6 డిడి9 వార్త**

ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భద్రాచలంలో విద్యార్థులు, ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు సంయుక్తంగా వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద జరిగిన ఈ నిరసనలో, విద్యార్థులు తమ కళ్లకు గంతలు కట్టుకుని, రాష్ట్ర ప్రభుత్వం "కళ్ళుండి విద్యార్థుల వైపు చూడలేని గుడ్డిది" అంటూ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల విషయంలో క్రూరంగా వ్యవహరిస్తోందని, ముఖ్యంగా 13 లక్షల మంది విద్యార్థుల ఫీజు పెండింగ్‌లో ఉండటం వారి భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఖజానాలో డబ్బులు లేవని డిప్యూటీ సీఎం చెప్పడం హాస్యాస్పదం అని రవీందర్ అన్నారు. ఇప్పటివరకు బకాయిలు రూ. 8,500 కోట్లకు పైనే ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్లుగా విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు దాదాపు రూ. 8,500 కోట్లు పైచిలుకు పేరుకుపోయాయని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. దీని కారణంగా 'బెస్ట్ అవైలబుల్ స్కీం' కింద అడ్మిషన్లు పొందిన విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో కాలేజీ యాజమాన్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం 12,000 కోట్ల రూపాయల టోకెన్లు ఇచ్చినా, దీపావళి నాటికి కేవలం 300 కోట్లు మాత్రమే విడుదల చేసి "వాగ్దాన భంగానికి" పాల్పడిందని విమర్శించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించకపోతే, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేల ఇళ్లను, మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని కొప్పుల రవీందర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చందు వర్ధన్, దినేష్, వివిధ కాలేజీల అధ్యాపక బృందాలు, టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

